

టీడీపీకి ఓటేస్తే.. ఊరుకోం..


చికిత్స పొందుతున్న లచ్చయ్య

- హోం ఓటింగ్‌లో దౌర్జన్యాలు, దాడులు
- పల్నాడులో చెలరేగిపోతోన్న వైసీపీ మూకలు
- పోలింగ్ సమీపిస్తోన్న తరుణంలో పెట్రేగిపోతున్నారు..
- శిరిగిరిపాడు, మాదలలో అధికారుల సమక్షంలోనే దాడులు
- కమ్మవారైనా వైసీపీకి ఓటేయాలి.. లేకుంటే తంతామన్న అంబటి అనుచరులు
- పోలీసు హెచ్చరికలను ఖాతరు చేయని ఫ్యాన్ పార్టీ శ్రేణులు


వైసీపీ వర్గీయుల దాడిలో గాయపడిన కార్యకర్త

వెల్దుర్తి, ముప్పాళ్ల, మే 8: వైసీపీ మూకలు పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేయడంలేదు. పోలింగ్ సమయం సమీపిస్తోన్న తరుణంలో చెలరేగిపోతున్నారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లాల కన్నా పల్నాడు జిల్లాకి ఎక్కువ కేంద్ర సాయుధ బలగాలను కేటాయించారు. ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ఒకవైపు పోలీసు అధికారులు చెప్తున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన బందోబస్తు ఉంది. ఏ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా క్విక్ రెస్పాన్స్ టీం, రాపిడ్ రెస్పాన్స్ టీం సత్వరం ఆ ప్రాంతానికి తరలిస్తున్నాం.. అని పోలీసులు అధికారులు చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు భయపడటంలేదు. నాలుగు రోజులుగా పల్నాడులో జరుగుతున్న సంఘటనలే ఇందుకు నిదర్శనం. పోస్టల్ బ్యాలెట్‌లో ఓటింగ్ సమయంలో జిల్లా కేంద్రమైన నరసరావు పేటలో వైసీపీ శ్రేణులు టీడీపీ నాయకులపై పోలీసుల సమ క్షంలోనే రెచ్చిపోయిన విషయం తెలిసిందే. బుధవారం హోం ఓటింగ్‌లో కూడా ఓట్లు టీడీపీ అనుకూలంగా పడుతున్నట్లు పసిగట్టిన వైసీపీ నాయకులు రెచ్చిపోయారు. పింఛన్లు అందుకుంటున్న వారు కూడా వైసీపీకి అనుకూలంగా ఓటు వేయడం లేదనే అనుమానంతో రెచ్చిపోయారు. టీడీపీకి ఓట్లేస్తే సహించేది లేదంటూ అధికారుల సమక్షంలోనే ఓటర్లకు హెచ్చరికలు జారీ చేసి దాడులకు దిగారంటే వారి బరితెగింపు అర్థమవుతోంది. పదుల సంఖ్యలో ఓట్ల విషయంలోనే గ్రామాల్లో అరాచకం సృష్టిస్తే 13న జరిగే పోలింగ్ రోజున పరిస్థితి ఏమిటోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఎస్‌ఐ, సహా మరొకరికి తీవ్రగాయాలు

వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో అధికారులు బుధవారం హోం ఓటింగ్ నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి సెంటర్లో ఓ దివ్యాంగుడితో ఓటు వేయించేందుకు అతడి ఇంటికి వెళ్లారు. హోం ఓటింగ్‌లో మెజార్టీ ఓట్లు టీడీపీకి పడుతున్నట్లు పసిగట్టిన వైసీపీ మూకలు అక్కడకు చేరారు. టీడీపీ వర్గీయులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. టీడీపీకి చెందిన అందుగుల లచ్చయ్యపై పదునైన ఆయుధంతో దాడికి దిగారు. ఈ దాడిలో లచ్చయ్య చేయి, తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో టీడీపీ వర్గీయులు ప్రతిఘటించారు. దీంతో ఇరువర్గాలు రాళ్లు విసురుకున్నారు. వైసీపీ వారు విసిరిన రాయి తగిలి ఎస్‌ఐ శ్రీహరి తలకు గాయమైంది. ఈ ఘటనలో ఓ కారు అద్దాలు కూడా పగిలిపోయాయి. తీవ్రంగా గాయపడిన లచ్చయ్యను మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మాదలలో అంబటి అనుచరుల అరాచకం

ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంచాం.. ఓట్లు ఎవరైనా మాకు వేయాల్సిందే.. కమ్మవారైనా వైసీపీకి ఓటు వేయాల్సిందే.. లేకుంటే బయటకు లాగి తంతాం.. అంతు చూస్తాం.. అంటూ ముప్పాళ్ల మండలం మాదల ఎస్సీ కాలనీలో మంత్రి అంబటి అనుచరులు రెచ్చిపోయారు. హోం ఓటింగ్‌లో ఓటు వేయించేందుకు ఎస్సీ కాలనీలోని మాసాని కనకయ్య అనే అతడి ఇంటి వద్దకు అధికారులు బుధవారం వచ్చారు. టీడీపీ సానుభూతిపరుడైన అతడి ఓటు తమకే వేయాలంటే అక్కడికి వైసీపీ శ్రేణులు చేరుకున్నాయి. తమకు ఓటు వేయకపోతే మీ సంగతి తేలుస్తాం అంటూ కాలనీవాసులను బెదిరిస్తూ గొడవకు దిగారు. టీడీపీ నాయకుడు గోగినేని ఏసుబాబు, మరికొందరు వారిని అడ్డుకున్నారు. ఎవరి ఓట్లు వారు వేసుకుందాం, మీ ఓటర్ల వద్దకు వచ్చి మేము ఇలా చేస్తున్నామా.. ఇలా బెదిరించడం పద్ధతి కాదని వైసీపీ నాయకుడు యలవర్తిపాటి సైదాకి ఏసుబాబు చెప్పారు. దీంతో మా అన్నకే వేలు చూపిస్తావా అని ఏసుబాబును సైదా తమ్ముడు ఖాశిం కొట్టాడు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఆ తర్వాత టీడీపీ అభిమాని పరిమి నాగభూషణం నివాసం వద్దకు అధికారులు వెళ్లగా అక్కడ వైసీపీ వారిని టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. తాము నెలనెలా వారికి పింఛన్ ఇస్తున్నాం.. ఓట్లు అడిగి వేయించుకుంటాం.. మా ప్రభుత్వం మా ఇష్టం అని అంటూ గొడవకు దిగి టీడీపీ వారిపై రాళ్లు వేశారు. టీడీపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేశారు. టీడీపీకి చెందిన రావిపాటి నాగేశ్వరరావు, కందుల నరశింహారావు, వైసీపీకి చెందిన పుల్లారెడ్డి గాయపడ్డారు. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గొడవను వీడియో తీస్తున్న విలేకర్లపైనా వైసీపీ వర్గీయులు దౌర్జన్యానికి దిగగా పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. వీడియోలు తీయవద్దని తీస్తే బాగోదని పోలీసుల ముందే బెదిరించారు. దాడి చేస్తున్న వైసీపీ వర్గీయులను అడ్డుకోవడంలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెందారని, వైసీపీ వారు తమపైకి వస్తున్నా పోలీసులు తమనే నెట్టేస్తూ వెళ్ళిపోవాలన్నారని టీడీపీ కార్యకర్తలు వాపోయారు. గ్రామంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ హజరతయ్య తెలిపారు.


దాడిలో గాయపడిన టీడీపీ కార్యకర్తలను పరామర్శిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

అండగా ఉంటాం : కన్నా లక్ష్మీనారాయణ

మాదలలో వైసీపీ వర్గీయుల దాడిలో గాయపడిన సత్తెనపల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రావిపాటి నాగేశ్వరరావు, కందుల నరశింహారావులను కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, ఆయన తనయుడు కన్నా నాగరాజు పరామర్శించారు. వైసీపీ వారి దౌర్జన్యాలకు, దాడులకు భయ పడవద్దని అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

సంక్షేమంపై.. దొంగాట



ఊసేలేని చేయూత

చేయూత పథకం కింద 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం 4 విడతల్లో రూ.75వేలు ఇస్తానని హామీ ఇచ్చింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 2లక్షల 70 వేల మంది లబ్ధిదారులు న్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారందరికీ నాలుగో విడత చేయూత కింద రూ.425 కోట్లు అందాల్సి వుంది. మార్చి 7వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకానికి సంబంధించి బటన్ నొక్కారు. కానీ ఈరోజు వరకూ చాలా మందికి చేయూత దక్కలేదు. దాదాపు మూడో వంతు మందికి నగదు అందలేదని తెలుస్తోంది.

- నొక్కింది.. ఉత్తుత్తి బటన్లేనా

- నాలుగు నెలల క్రితం బటన్లు నొక్కిన సీఎం జగన్
- సరిగ్గా ఎన్నికలు జరిగే రోజుల్లో నగదు బదిలీకి ఎత్తులు
- కోడ్ కొరడా ఝుళిపించడంతో నేడు దొంగ ఏడ్పులు
- ప్రతిపక్షాలు అడ్డుకున్నాయంటూ మొసలి కన్నీరు
- నెపం ప్రతిపక్షాలపై మోపి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కుట్ర
- పింఛన్ల పంపిణీలోనూ అవే కుట్రలు, తప్పుడు ఆరోపణలు
- మూడు జిల్లాల్లో 10 లక్షల మంది ఎదురు చూపులు

ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వైసీపీకి చెం దిన కాం ట్రాక్టర్లకు దాదాపు రూ.16వేల కోట్ల బిల్లులు చెల్లించారు. ఇప్పుడు చెప్పండి ఎవరిది తప్పు..? ఇదీ సోషల్ మీడియాలో ఓ వ్యక్తి ఆవేదన.

తానొకటి తలిస్తే.. దైవం ఒకటి తలచిందన్నట్లుగా తయారయింది అధికార వైసీపీ పరిస్థితి. ఎన్నికల కోడ్‌కు ముందు సంక్షేమ పథకాల బటన్లు నొక్కి, సరిగ్గా ఎన్నికలు జరిగే సమయంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు బదిలీచేసి ఓటర్లకు గాలం వేద్దామనుకుంటే.. ఎన్నికల కమిషన్ ఆ కుట్రలను భగ్నం చేసింది. సీఎం జగన్‌రెడ్డి పదే పదే చెబుతున్న దేవుడి స్క్రిప్టు అదేనేమో! ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేలా సంక్షేమ పథకాల పేరుతో నిధులు కుమ్మరించి ఓటర్లను గంపగుత్తగా కొనేయాలన్న అధికార వైసీపీ కుట్రలకు ఆ పైవాడు అలా కళ్లెం వేసినట్లున్నాడు. దీంతో సీఎం జగన్‌రెడ్డి, ఆయన అనుచర వైసీపీ నాయకగణం 'అనుకున్నది ఒక్కటి.. అయినది ఒక్కటి' అనుకుంటూ లబోదిబో మంటున్నారు.

గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): నాడు నొక్కింది ఉత్తుత్తి బటన్లేనా?... సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార వైసీపీ పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు హడావుడి మొదలుపెట్టింది. ఎన్నికలు దగ్గర పడే సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయా పథకాలను ప్రారంభించారు. జనవరి 23వ తేదీన ఆసరా పథకాన్ని ప్రారంభించిన సీఎం, మార్చి రెండోవారం నుంచి సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం ఉండడంతో హడావుడిగా మార్చి 1న విద్యాదీవెన, మార్చి 7న చేయూత పథకాలను ప్రారంభించారు. లబ్ధిదారుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తున్నట్లు బటన్లు నొక్కారు. కానీ ఇప్పటివరకూ ఆయా పథకాలకు సంబంధించిన నగదు మాత్రం లబ్ధిదారుల ఖాతాలకు బదిలీ కాలేదు. దానిని బట్టి ఆరోజున ముఖ్యమంత్రి నొక్కింది ఉత్తుత్తి బటన్లేనని తెలుస్తోంది. కాగా ఆయా పథకాలకు సంబంధించిన నగదును సరిగ్గా ఎన్నికలకు నాలుగైదు రోజులకు ముందు బదిలీ చేయాలని ప్రభుత్వ పెద్దలు భావించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం జోక్యంతో దానికి కళ్లెం పడింది.

అడ్రస్ లేని ఆసరా

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఆసరా పథకం ద్వారా డ్వాక్రా రుణమాఫీ అర్హత పొందిన మహిళలు 7 లక్షల మంది వున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్‌డీ ఏ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) శాఖల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2 లక్షల 86వేల మందికి 246 కోట్ల రూపాయలు, పల్నాడు జిల్లాలో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ.190 కోట్ల రూపాయలు, బాపట్ల జిల్లాలో 30,604 గ్రూపులకు మూడు లక్షల మందికి రూ.263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణమాఫీ జర గాల్సి వుంది. నాలుగో దఫా కింద ఈ ఏడాది జనవరి 23న సీఎం ఆసరా పథకం బటన్ నొక్కారు. ఆ రోజున లబ్ధిదారులకు అక్షరాలా 700 కోట్ల రూపాయ ల రుణమాఫీ జరగాలి. కానీ ఈరోజు వరకూ అంద రికీ రుణమాఫీ డబ్బు వారి ఖాతాల్లోకి బదిలీ కాలేదు.

జగనన్న విద్యాదీవెన జాడేది?

మార్చి నెల 1వ తేదీన సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన మూడో విడత పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని 35 వేల మంది విద్యార్థులకు రూ.41 కోట్ల ఫీజు రీ యింబర్స్‌మెంటు కింద విడుదల కావాల్సి ఉంది. సీఎం ఈ పథకానికి సంబంధించి బటన్‌నొక్కి 70 రోజులైనా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలుస్తోంది. గడిచిన రెండునెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.20,450 కోట్ల రూపాయలు అప్పులు తెచ్చింది. వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు దాదాపు రూ.16వేల కోట్ల బిల్లులు చెల్లించింది. కానీ నాలుగు నెలల క్రితం బటన్ నొక్కిన ఆసరా, రెండు నెలల క్రితం బటన్లు నొక్కిన విద్యాదీవెన, చేయూత ఈ పథకాల లబ్ధిదారులకు మాత్రం నిధులు కేటాయించలేదు. సరిగ్గా ఇంకో నాలుగైదు రోజుల్లో ఎన్నికలు జరుగుతాయనగా ఆయా పథకాలకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ నాలుగైదురోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసి ఓట్లను గంపగుత్తగా కాజేయాలని చూసింది. దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. అయాచిత లబ్ధి పొందేందుకు అధికార పార్టీ చేస్తున్న కుట్రగా భావించి అనుమతులు నిరాకరించింది. కథ అడ్డం తిరగడంతో వైసీపీ ప్రతిపక్షాలపై దుష్ప్రచారం మొదలు పెట్టింది.

లబ్ధిదారులను వంచిస్తూ.. తప్పుడు ప్రచారాలు



నాలుగు నెలలుగా పథకాలకు నిధులు కేటా యించకుండా ఉత్తుత్తి బటన్లతో లబ్ధిదారులను వంచించిన వైసీపీ, ఇప్పుడు ప్రతిపక్షాలపై నెపం మోపుతూ విష ప్రచారానికి తెరతీసింది. ఎన్నికల నియమావళికి విరు ద్ధంగా వ్యవహారం వుండడంతో ఎన్నికల సంఘం కొరడా ఝుళిపిస్తే, దానికి కారణం ప్రతిపక్షాలేనని నానా యాగీ చేస్తోంది. పింఛన్లకు నిధులు కేటాయించ కుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని దుష్ప్రచారం చేసిన వైసీపీ, ఇప్పుడు ఆసరా, చేయూత, విద్యాదీవెన పథకాల విషయంలోనూ అదే పద్ధతిని అవలంబిస్తోంది. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన పథకానికి కూడా ఇప్పటి వరకూ నిధులు కేటాయించని ప్రభుత్వం, ఆ పథకాలను అడ్డుకుంటోంది ప్రతి పక్షాలే అని చెప్పడం వంచనే అవుతుంది. అబ ద్ధపు ప్రచారాలతో ప్రజలను వంచించి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తోంది. తస్మాత్ జాగ్రత్త!

మరమ్మతులు.. మరిచారు


రూపురేఖలు కోల్పోయిన గోవిందాపురం మేజర్ కాలువ

- సాగర్ కాలువల బాగుకు జగన్ మొండిచేయి
- మరమ్మతులకు నోచుకొని సాగర్ కాలువలు
- ఐదేళ్లుగా నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- అధ్వాన స్థితిలో కాలువలు
- నీటి తీరువాను మళ్లించుకున్న ప్రభుత్వం
- జగన్‌కు పట్టని అన్నదాతల అందోళన

నాగార్జున సాగర్ కుడికాలువల మరమ్మతులకు ప్రభుత్వం స్పందించలేదు. నిధుల కేటాయింపును విస్మరించిన జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా కాలువలను పాడుబెట్టింది. ఏటా కాలువల రిపేర్లకు జలవనరుల శాఖ పంపే ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. చివరకు నీటితీరువా నిధులను కూడా దారి మళ్లించుకొని మరమ్మతులకు మొండిచేయి చూపింది. అధ్వాన్నంగా ఉన్న కాలువలను బాగు చేయాలన్న రైతుల మొరను పెడ చెవినపెట్టింది. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలో కాలువల రూపురేఖలు కోల్పోయి నీరు పారుదలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే జగన్ కాలువల మరమ్మతులకు నిధుల ఇవ్వకపోవడంపై ఏ సమాధానం చెబుతారు...?

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

మేజర్లు, మైనర్‌లు, సబ్‌మైనర్ కాలువలు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. కాలువల్లో కంప చెట్లు పెద్దఎత్తున పెరిగాయి. జమ్ము, తూటికాడ, రబ్బరు మొక్కలు కాలువల నిండా అల్లుకుపోయాయి. ఇవి నీటి సరఫరాకు అవరోధంగా మారాయి. డ్రాపులు పగిలిపోయాయి. షట్టర్లు కూడా దెబ్బతిన్నాయి, చాలా మైనర్లకు నీటిని సరఫరా చేసే తూములకు కనీసం షట్టర్లు లేకపోవడంతో నీటి సరఫరాలో నియంత్రణ లేదు. నీటి పారుదల సమయంలో ఎక్కువగా నాచు పెరుగుతోంది. ఇది నీటి సరఫరాకు అవరోధంగా మారుతోంది. ఈ సమస్య మేజర్‌లు, మైనర్ కాలువల్లో అధికంగా ఉంటోంది. నాచు పెరిగిన వెంటనే తొలగించక పోవడంతో దిగువకు నీరు పూర్తి స్థాయిలో సరఫరా కావడం లేదు. మరమ్మతులు తప్పనిసరి అయినా ప్రభుత్వం నిధులు విడుదలపై స్పందించలేదు. పూర్తిగా అధ్వాన్న స్థితిలో కాలువలు ఉన్నా వీటికి మరమ్మతులు చేయించేందుకు పాలకులు కృషిచేస్తున్న దాఖలాలు లేవన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పనులు గుర్తించినా.. నిధులు ఇవ్వకపాయే..

కుడికాలువ పరిధిలో ఈ ఏడాది కాలువలకు మరమ్మతులు నిర్వహించేందుకు జలవనరుల శాఖ ఏటా పనులను గుర్తిస్తోంది. ఇందుకు సంబంధించిన వ్యయం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతోంది. లింగంగుంట్ల, ఒంగోలు సాగర్ కాలువల జలవనరుల శాఖ సర్కిల్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి వ్యయం అంచనాతో ప్రభుత్వానికి గత రెండేళ్ల వరుసగా ప్రతిపాదనలు పంపారు. నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. కట్టలు పటిష్టపరచడం, షట్టర్ల ఏర్పాటు, పూడికతీత పనులకు ప్రాధాన్యం కల్పించాల్సి ఉండగా ఈ పనులు అత్యవసరమైనా ప్రభుత్వం స్పందించక పోవడం రైతుల ప్రయోజనాలకు తూట్లు పొడిచింది.


తుర్లపాడు మేజర్‌లో పూడిపోయిన నీటిని సరఫరా చేసే తూము

నీటి తీరువా నిధులు దారి మళ్లింపు

సాగర్ కాలువల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించుకుంది. రైతులు ఏటా నీటి తీరువా చెల్లిస్తారు. నీటి శిస్తు ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీలకు ఐదుశాతం 80 శాతం నిధులను మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. గతంలో సాగునీటి సంఘాలు ఉండేవి. వీటికి ఎన్నికలు జరగకపోవడంతో సంబంధిత అధికారులకే నీటి సంఘాల బాధ్యతలను అప్పగించారు. ప్రాజెక్టు కమిటీ బాధ్యతలను ఎస్సీకి, డిస్ట్రిబ్యూటరీ కమిటీల బాధ్యతలను ఈఈలకు, నీటి సంఘాల బాధ్యతలను డీఈ, జేఈలకు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆయా కమిటీల కాలువల నిర్వహణ పనులను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. కాగా నీటి తీరువాకు సంబంధించిన నిధులను కాడా కమిటీల వారీగా కేటాయించాల్సి ఉంది. వసూలైన నీటి తీరువాలో 80శాతం నిధులను నీటి సంఘాలకు కేటాయించాలి. ఈ నిధుల్లో సగం మేజర్, సగం మైనర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. 10శాతం పరిపాలనకు వినియోగిస్తారు. 15శాతం నిధులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 14 శాతం నిధులను ప్రాజెక్టు కమిటీకి కేటాయించాలి. ఇలా కేటాయింపులు ఐదేళ్లుగా జరుగుతున్న దాఖలాలు లేవు. ఇలా వచ్చిన నిధులు కాడాకు చేరుతాయి. అక్కడి నుంచి నీటి సంఘాలకు దామాషా ప్రకారం కాడా నిధులు కేటాయించాలి. నిధులు చేరకపోవడంతో మరమ్మతుల నిర్వహణ విషయంలో కూడా చేతులేత్తేసింది. ఏటా సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి తీరువా ఏటా రూ.20 కోట్ల నుంచి 21 కోట్లు వస్తుందని అంచనా. రైతులు చెల్లించే నీటి తీరువాపై ఈ నిధులు ఆధారపడి ఉంటాయి. ఈ నిధులు కాడాకు చేరకుండా నేరుగా ప్రభుత్వం ఖజానాకు జమ అవుతున్నాయి. నీటి తీరువా నిధులు దారిమళ్లించడంతో కాలువల నిర్వహణకు నిధుల కొరత ఏర్పడింది. ఏటా నీటి తీరువా నిధులు మరమ్మతులకు విడుదల చేసి ఉంటే కాలువలు ఇంత అధ్వానంగా ఉండేవి కాదని రైతులు చెబుతున్నారు. గత ఐదేళ్లుగా నీటి తీరువా నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చెల్లించిన నీటి తీరు వా శిస్తు నిధులను కాలువల నిర్వహణకు ఖర్చు చేయకపోవడంపై రైతులు మండి పడుతు న్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధుల మాట ఎలా ఉన్నా తాము చెల్లించే నీటి తీరువా నిధులైనా కేటాయించి అత్యవసర మరమ్మ తులైనా చేపట్టాలని ఏటా రైతులు కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు.


కాలువ కనిపించనంతగా గుర్రపుడెక్క పెరిగిన మైనర్ కాలువ

1794 మంది ఇంటి వద్దే ఓటేశారు

నేడు కూడా హోం ఓటింగ్ నిర్వహణ

నరసరావుపేట, మే 8: వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్‌లో బుధవారం జిల్లాలో 1794 మంది ఇంటి వద్దే ఓటు వేశారు. హోం ఓటింగ్‌కు జిల్లాలో 2,982 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురువారం కూడా హోం ఓటింగ్ జరగనుంది. పెదకూరపాడు నియోజకవర్గంలో 146 మంది, చిలకలూరిపేటలో 99, నరసరావుపేటలో 176, సత్తెనపల్లిలో 528, వినుకొండలో 139, గురజాలలో 102, మాచర్లలో 139 మంది ఇంటి వద్దనే ఓటు వేశారు. జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ హోంఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.


హోంఓటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్

ముగ్గురు ఖాకీలపై వేటు

6లో..

- పల్నాడులో ఇద్దరు సీఐలు ఒక ఎస్‌ఐ విధుల నుంచి తప్పుకోవాలంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు
- ఖాకీ ధరించి వైసీపీ కార్యకర్తల్లా పనిచేసినందుకు పర్యవసానం

కూటమి గెలుపు రాష్ట్రానికి మేలు



వేల్పూరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయలు

- టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు
- జీవీ ఆంజనేయులుతో కలసి ఎన్నికల ప్రచారం
- మేళతాళాలు, హారతులతో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

శావల్యాపురం, మే 8: రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దగలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రజలంతా కూటమిని గెలిపించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శావల్యాపురం మండలంలోని కొత్తలూరు, తుమ్మలకుంట, వేల్పూరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావులతో కలసి మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు బారీగా తరలివచ్చి నేతలకు బ్రహ్మరథం పట్టారు. మేళతాళాలతో ఎదురెళ్ళి మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ప్రజలందరికీ ఆదర్శంగా ఉంటూ స్వగ్రామమైన వేల్పూరుకు పేరుప్రఖ్యాతులు తేవాల్సిన బొల్లా ప్రెస్‌మీట్‌లలో మహిళలు, చిన్నారులు వినకూడని బూతులుతిడుతూ వేల్పూరు పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్నాడని అన్నారు. ప్రతిపక్ష నాయకుల కుటుంబాల గురించి మాట్లాడుతుంటే వద్దన్నానని తనపైనే సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశాడని, ఇటువంటి ఎమ్మెల్యే మనకు అవసరమా అని ప్రశ్నించాడు. డబ్బుందన్న అహంకారంతో విర్రవీగుతున్న బొల్లాను సొంతపార్టీ నాయకులు, కార్యకర్తలే అసహ్యించు కొంటున్నారన్నారు. గత ఎన్నికల్లో వేల్పూరులో బొల్లా కంటే ప్రజలు తనకే ఎక్కువ మెజారిటీ నిచ్చారని, మరోసారి తనను, జీవీని ఆదరించాలని కోరారు. జీవీ మాట్లాడుతూ సొంత గ్రామమని గొప్పలు చెప్పుకొనే బొల్లా వేల్పూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఒక్కరికైనా ఇళ్ళుగానీ, సబ్సిడీ రుణాలుగానీ ఇచ్చాడా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రతిగ్రామంలో బ్రోకర్లను పెట్టుకొని పేదలకందించాల్సిన రేషన్ బియ్యం అమ్ముకొంటున్నాడని, ప్రతిగ్రామంలో బెల్టుషాపులు పెట్టించి మద్యాన్ని ఇంటింటికీ డోర్ డెలివరీ చేయిస్తున్నాడన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక బొల్లా చేసిన అక్రమాలను బట్టబయలు చేసి జైలుకు పంపడం ఖాయమన్నారు.



మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

మక్కెన మాట్లాడుతూ జగన్ ఓడిపోతే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, సంక్షేమ పథకాల స్ఫూర్తిప్రదాత ఎన్టీఆర్ అని, ఆయన స్ఫూర్తితోనే చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. ఇదే వేల్పూరులో రైతును చెప్పుతో కొట్టడమే కాక కేసు పెట్టించి జైలుకు పంపిన గొప్ప సంస్కృతి బొల్లాద న్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో జిల్లా మొత్తంలో శావల్యాపురం జడ్పీటీసీగా వేల్పూరు టీడీపీ అభ్యర్థి హైమావతి గెలుపొందిన విషయాన్ని బొల్లా గుర్తుంచుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగిన అభ్యర్థులు లావు, జీవీలను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, బొల్లా పేరయ్య, యరమాసు కోటేశ్వరరావు, గడిపూడి విశ్వనాథం, గద్దె వీరమస్తాన్‌రావు, గోరింట్ల హనుమంతరావు, ఏగినాటి తిరుపతిరావు, దొడ్డా ఏడుకొండలు, సాదినేని కృష్ణమూర్తి, బోయపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వేల్పూరులో ప్రచారానికి తరలివచ్చిన జనసందోహం

జనమంతా ఓ వైపు.. జగన్ ఓ వైపు



వంగవీటి రాధాకు గజమాలతో స్వాగతం పలుకుతున్న కూటమి శ్రేణులు

- ప్రజలు కూటమిని గెలిపించాలనే సంకల్పంతో ఉన్నారు
- శ్రీకృష్ణదేవరాయులు, అరవిందబాబులు ఎంతో మంచి నేతలు
- ఎన్నికల ప్రచారంలో వంగవీటి రాధా

నరసరావుపేట టౌన్, మే 8: జనం అందరూ ఒక వైపు ఉన్నారు, జగన్ ఒక వైపు ఉన్నారు, తప్పకుండా తీర్పు జనం వైపు ఉంటుందని దివంగత వంగవీటి మోహనరంగ తనయుడు వంగవీటి రాధా అన్నారు. గురువారం నరసరావుపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ జరిగింది. జొన్నలగడ్డ సాయిబాబా ఆలయం నుంచి సత్తెనపల్లి రోడ్డు రంగా విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు రాధాకు టీడీపీ శ్రేణులు గజమాలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన రాధా మట్లాడుతూ కూటమిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సంకల్పంతో ఉన్నారని, ఇది పార్టీ కూటమి మాత్రమే కాదని, ప్రజా కూటమి అని అన్నారు. ఈ ప్రాంతంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు మంచి పేరుందని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సౌమ్యులని, వారిని ప్రజలు గెలిపిస్తారని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తూ మద్దుతు తెలుపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామ చంద్రప్రసాదు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, సయ్యద్ జిలాని, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ముందుగా జనసేన కార్యకర్తలు పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

ముగ్గురు ఖాకీలపై వేటు



కారంపూడి సీఐ చిన మల్లయ్య



మాచర్ల సీఐ శరత్‌బాబు



వెల్దుర్తి ఎస్సై వంగా శ్రీహరి

- పల్నాడులో ఇద్దరు సీఐలు ఒక ఎస్ఐ విధుల నుంచి తప్పుకోవాలంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు
- ఖాకీ ధరించి వైసీపీ కార్యకర్తల్లా పనిచేసినందుకు పర్యవసానం

గుంటూరు,మే8: రాష్ట్రంలోనే అత్యంత సమస్యాత్మక నియోజకవర్గాల్లో ఒకటైన పల్నాడులోని మాచర్లలో ముగ్గురు పోలీసులపై ఎన్నికల కమిషన్ వేటువేసింది. ఖాకీ ముసుగులో వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నందుకు పర్యవసానంగా ఇద్దరు సీఐలు, మరో ఎస్ఐని విధుల నుంచి తప్పించింది. మాచర్ల టౌన్ సీఐ శరత్‌బాబు, కారంపూడి సీఐ చిన్న మల్లయ్య, వెల్దుర్తి ఎస్ఐ వంగా శ్రీహరిలపై బదిలీ వేటు వేసింది.

అకారణంగా తుపాకితో బెదిరింపు..

ఆరు నెలల క్రితం కారంపూడి సీఐగా బాధ్యతలు స్వీకరించిన చిన్న మల్లయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలే లక్ష్యంగా విధులు నిర్వహించారు. ఇటీవల కారంపూడిలోని టీస్టాల్ వద్ద టీ తాగుతున్న దివ్యాంగుడిని చిన్న మల్లయ్య అకారణంగా కొడుతుండడంతో అక్కడే ఉన్న టీడీపీ నాయకుడు చప్పిడి రాము ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా నీకోసమే చూస్తున్నాను అంటూ తన తుపాకీ బయటకు తీసి రాముని బెదిరిస్తూ చొక్కా పట్టుకొని ఈడ్చి జీపులో స్టేషన్‌కు తీసుకువెళ్లాడు. విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పోలీస్‌స్టేషన్ ముట్టడికి వెళ్ళడంతో గత్యంతరం లేక వదిలేశాడు. ముఖ్యంగా చిన్న మల్లయ్య టీడీపీ కార్యకర్తలను స్టేషన్‌కు పిలిపించి బెదిరించడం, తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతానని వేధింపులకు పాల్పడం వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. ఇటీవల మిరియాల గ్రామంలో టీడీపీ నాయకుడు జంగా కృష్ణమూర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే జంగాని గ్రామానికి ఆహ్వానించిన భక్తుల శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్ ట్రక్కులోని వరిగడ్డికి వైసీపీ నాయకులు నిప్పు పెట్టారు. దీనిపై బాధితులు శ్రీనివాస్ యాదవ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా సీఐ స్పందించలేదు. అయితే టీడీపీ వారిపై మాత్రం తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారు.

హత్యాయత్నం కేసులు బనాయింపు..

మాచర్ల టౌన్ సీఐ శరత్ బాబు చట్టాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారు. ఇటీవల మాచర్ల పట్టణంలోని ముస్లిం బజార్లో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి రాకను స్వాగతిస్తూ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు కడుతుండగా వారిపై వైసీపీ కార్యకర్తలు నాయకులు కర్రలతో దాడి చేసి కొట్టారు. గాయపడిన టీడీపీ కార్యకర్తలు ఫిర్యాదు చేస్తే కనీసం తీసుకోకపోగా వైసీపీ వారి నుంచి ఫిర్యాదు తీసుకొని పదిమంది టీడీపీ కార్యకర్తలపై హత్యాయత్నం సెక్షన్ల కింద కేసులు బనాయించి వారిని అరెస్టు చేసి జైలుకు పంపేందుకు ప్రయత్నించారు అయితే వారు ముందస్తు బెయిలు పొందడంతో కొంతవరకు ఉపశమనం కలిగింది. ఇటీవల మాచర్ల పట్టణంలో టీడీపీ కార్యకర్త ఎర్ర సురేష్‌కు చెందిన కారును వైసీపీ నాయకులు పెట్రోల్ పోసి తగలబెట్టారు. అయితే కారు తగలబెట్టించిన వైసీపీ నాయకులను వదిలేసి నిప్పుపెట్టిన ముగ్గురు కార్యకర్తలతో కేసు నమోదు చేసి వారికి కూడా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు. ఎన్నికల ప్రచారానికి టీడీపీ ఎంపీ అభ్యర్థి సంబంధించిన ప్రచార వాహనం పట్టణంలోకి రాగా దానిని చుట్టుముట్టి అందులో వచ్చిన వారిని బయటకు తీయకుండా వాహనాన్ని కదలకుండా రెండు గంటలసేపు ఇబ్బందిలకు గురిచేశాడు.

ఖాకీలకే కళంకం..

వెల్దుర్తి ఎస్ఐ వంగ శ్రీహరి ఖాకీ డ్రస్సుకే కళంకం తెచ్చేదా వ్యవహరించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలే లక్ష్యంగా తప్పుడు కేసులతో వారిని వెంటాడి వేటాడారు. మాచర్ల నియోజకవర్గంలో అసలు పోలీసులు ఉన్నారా అనే సందేహం కలిగేలా వీరు వ్యవహరించారు. ఎస్ఐ శ్రీహరి వేధింపుల కారణంగా టీడీపీకి చెందిన మత్స్యకారుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన గుల్లపాడు గ్రామంలో టీడీపీ నాయకుడు తోట చంద్రయ్యను వైసీపీ వర్గీయులు దారుణంగా హత్య చేస్తే వారిని వదిలేసి, టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారు. కాటన్ సెర్చ్ పేరుతో టీడీపీ నాయకులు కార్యకర్తల ఇళ్లల్లో తనిఖీలు చేసి తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురిచేశారు అదేవిధంగా గొట్టిపాట్ల గ్రామంలో టీడీపీ నాయకులు ఊరు వదిలి వెళ్ళేలా వేధింపులకు పాల్పడ్డారు. చట్టాన్ని అతిక్రమించేలా వ్యవహరించిన ఇద్దరు సీఐలు, మరో ఎస్ఐపై బదిలీ వేటు వేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే మాచర్ల నియోజకవర్గ ప్రజలు మాత్రం ఈ ముగ్గురు పోలీసుల బదిలీపై ఊపిరి పీల్చుకున్నారు.

జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి కొత్తపల్లి జవహర్

- మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్

అమృతలూరు, మే 8: జగన్మోహనరెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ అన్నారు. బుధవారం మండల కేంద్రం అమృతలూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో టీడీపీ నాయకుడు మట్లపూడి జయపాల్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో జవహర్ మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. దళితుడుని హత్య చేసి ఇంటికి డోర్ డెలివరి చేసిన ఘనులు వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు. హత్య చేసిన వ్యక్తిని జగన్మోహనరెడ్డి అందలం ఎక్కించాడంటే అతని నైజం తెలుసుకోవాలన్నారు. పేదలకు పెన్షన్ తీసుకు వచ్చిన పార్టీ టీడీపీయేనన్నారు. గతంలో రూ.200 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబునాయుడు రూ.2000కు పెంచితే జగన్మోహనరెడ్డి 4 విడతల్లో మూడు వేలు చేశాడని చెప్పారు. కూటమి అధికారం చేపట్టిన వెంటనే ఏప్రిల్ నుంచే రూ. 4 వేలు పింఛన్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలను జగన్మోహనరెడ్డి రద్దు చేశాడని, చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే వాటిని తిరిగి పునరుద్ధరిస్తారని అన్నారు. మాదిగ, మాల సామాజికవర్గాలు తనను రెండు కళ్లుగా చంద్రబాబు చెప్పారన్న విషయాన్ని గుర్తుచేశారు. గ్రేస్ ఫౌండేషన్ అధ్యక్షుడు షాలెంరాజ్ మాట్లాడుతూ దళితులకు సీఎం జగన్ తీవ్ర అన్యాయం చేశాడని, ఈ ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించి, కూటమి అభ్యర్థు లను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యలవర్తి బ్రహ్మానందం, పాములపాటి వెంకటసుబ్బారావు, మూల్పూరు ఏసురత్నం, మాథ్యూస్, మూల్పూరు మాణిక్యారావు, కూచిపూడి వెంకటేష్, రమేష్, టీడీపీ, తదితరులు పాల్గొన్నారు.

ఒక వైపు ఎన్ఆర్ఐలు.. మరోవైపు టెకీలు

- భారీ సంఖ్యలో తరలిరానున్న ఓటర్లు
- రవాణ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్న పార్టీల నేతలు
- ఈ దఫా ఎన్నికల్లో భారీ ఓటింగ్ శాతం ఖాయం

గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడూ లేని విధంగా ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు రూ.లక్షలు ఖర్చు పెట్టి ఫ్లయిట్ టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొని మరీ ఎన్ఆర్ఐలు వస్తున్నారు. ఇప్పటికే వారిలో కొంతమంది స్వస్థలాలకు చేరుకోగా శని, ఆదివారాల్లో మరింత ఎక్కువ సంఖ్యలో రానున్నారు. ముఖ్యంగా యూఎస్ఏ నుంచే 2 వేల మంది ఎన్ఆర్ఐలు తరలి వస్తున్నట్లు సమాచారం. సింగపూర్ నుంచి స్పెషల్ ఫ్లయిట్‌లో వందల సంఖ్యలో వస్తున్నారు. మరోవైపు హైదరాబాద్ నుంచి అయితే వేల సంఖ్యలోనే ఓటర్లు జిల్లాకు వచ్చేందుకు రవాణ సదుపాయాలు కూడా ఏర్పాటు చేసుకొన్నారు. అలానే బెంగళూరు, చెన్నై నగరాల్లో ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులు రీత్యా ఉంటున్న టెకీలు కుటుంబ సమేతంగా వచ్చేందుకు రైళ్లు, బస్సుల్లో టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొన్నారు. ఎవరైతే టిక్కెట్‌లు బుకింగ్ చేసుకోలేక పోయారో వారి కోసం బస్సులు ఏర్పాటు చేసేందుకు కొంతమంది నేతలు బాధ్యతలు తీసుకొన్నట్లు సమాచారం.

ఉద్యోగ, ఉపాధి రీత్యా విదేశాలకు వెళ్లినా చాలామంది తమ మాతృ ప్రదేశం అభివృద్ధి చెందాలని కోరుకొంటున్నారు. అమరావతి రాజధానిని వైసీపీ ప్రభుత్వం గొంతు నులిమేసినప్పుడు విదేశాలు, జంట నగరాల్లో పెద్దఎత్తున నిరశన ప్రదర్శనలు కొనసాగించారు. అలానే మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు చేసినప్పుడు వందకు పైగా దేశాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జంట నగరాల్లో అయితే శిబిరమే ఏర్పాటుచేసి వైసీపీకి వ్యతిరేకంగా ఉద్యమించారు. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు తమకు ఎప్పుడు అవకాశం వస్తుందా అని అంతా ఎదురు చూశారు. ఇన్నాళ్లకు వారికి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధం రూపంలో రావడంతో దానిని వినియోగించుకొ నేందుకు సంసిద్ధమయ్యారు.

కాగా తాత్కాలికంగా ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్, బెంగళూరులో నివసిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక నిపుణులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు తొలగించేందుకు వైసీపీ నేతలు విశ్వప్రయత్నం చేశారు. తప్పుడు ఫారం-7లు పెట్టి ఈఆర్‌వోలపై ఒత్తిడి తీసుకొచ్చారు. వాటన్నింటిని ఇక్కడి ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టారు. ఓటు తొలగించినా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత మరోసారి ఓటరు నమోదుకు దరఖాస్తు పెట్టించారు. కోడ్ అమల్లోకి వచ్చాక అధికారులు వైసీపీ నేతలకు అంటకాగడం తగ్గించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకొన్నారు. దీంతో చాలామంది ఓట్లు జాబితాల్లో పదిలంగా ఉన్నాయి. దాంతో ఆయా ఓటర్లంతా ఈ నెల 13వ తేదీన జిల్లాకు వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకొన్నారు. ఆ రోజున ఎంత ఎండ ఉన్నా లెక్క చేయకుండా ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్రాన్ని మాఫియా కేంద్రంగా మార్చిన జగన్
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ఎంతో ప్రమాదం ..
- టీడీపీ తెలంగాణ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యాక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

పొన్నూరుటౌన్, మే8: ఐదేళ్లుగా వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా దిగజారిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలని తెలంగాణ సెటిలర్స్ ఫోరం కన్వీనర్, తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన అన్నారు. కూటమి అభ్యర్థులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, పెమ్మసాని చంద్రశేఖర్ల తరపున ప్రచారం కోసం సొంత ప్రాంతం పొన్నూరు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ప్రసూన బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని ల్యాండ్, శ్యాండ్, గంజాయి, డ్రగ్స్‌కు మాఫియాగా మార్చారని ధ్వజమెత్తారు. తాను పొన్నూరు ప్రాంతంలో పుట్టి పెరిగానని అన్నారు. ఆచార్య ఎన్జీరంగా, యడ్లపాటి వెంకట్రావు లాంటి మహనీయుల సహచర్యంలో చిన్న వయస్సులోనే రాజకీయాలోకి అడుగు పెట్టినట్టు చెప్పారు. 22 ఏళ్లకే అతి చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించినట్లు చెప్పారు. తనకు రాజకీయ ఓనమాలు దిద్దించిన పురిటిగడ్డ ఆంధ్రప్రాంతం సమస్యలతో సతమతమవుతుంటే చూస్తూ ఊరుకోలేకపోయినట్లు చెప్పారు. అలాగే వంశపార్యపరంగా సంక్రమించిన భూములు జగన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌తో ప్రమాదంలో పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నివశిస్తున్న సెటిలర్స్‌లలో ఈ చట్టంపై ఆందోళనలు ఉన్నాయన్నారు. పొన్నూరులో ధూళిపాళ్ళ కుటుంబానికి మంచి పేరు వుందన్నారు. అలాంటి నరేంద్ర కుమార్‌ను అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధింపులకు గురి చేసిందని ఆరోపించారు. నరేంద్ర కుమార్‌ను గెలిపించుకొని పొన్నూరు ప్రగతిని బాటుల వేసుకోవాలని కాట్రగడ్డ ప్రసూన పిలుపునిచ్చారు.

మరొక్క రోజు గడువు ఇవ్వండి

- ఉద్యోగుల విజ్ఞాపనలను ఆర్‌వో దృష్టికి తీసుకువెళ్లిన పెమ్మసాని

గుంటూరు (కార్పొరేషన్), మే 8: ఉద్యోగులకు మరొక్క రోజు పోస్టల్ బ్యాలెట్‌కు గడువు పెంచాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగరంలోని మహిళా కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పెమ్మసాని బుధవారం పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న విధానాన్ని ఆయన పర్యవేక్షించారు. ఉద్యోగ ఓటర్లను కలుసుకొని పోలింగ్ విధానంపై ఏదైనా అభ్యంతరాలు ఉన్నాయా? అని అడిగితెలుసుకున్నారు. తొలిరోజు ఎదురైన సమస్యలపై ఓటర్లు వ్యక్తంచేసిన అభ్యంతరాలను ఈ సందర్భంగా ఉన్నతాధికారుల దృష్టికి పెమ్మసాని తీసుకువెళ్లారు. పార్లమెంట్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు, ఎక్కడ పనిచేస్తే అక్కడే ఓటువేయాలని నియమ నిబంధనలను సడలించి పార్లమెంటు పరిధిలోని ఏదైనా ప్రాంతంలో ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్న ఉద్యోగుల విజ్ఞాపనలను పరిగణనలోకి తీసుకోవాలని ఈసందర్భంగా ఉన్నతా ధికారులకు ఆయన తెలిపారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తొలిరోజు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్‌కు మరొక రోజు అదనంగా గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులను పెమ్మసాని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు పోతురాజు సమత, ఈరంటి వరప్రసాద్, వేములపల్లి శ్రీరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలలో ప్రవేశానికి దరఖాస్తులు

తెనాలి అర్బన్, మే 8 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెనాలి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్, కన్వీనర్ రావి చినవెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరం కోసం మొదటి విడత ప్రవేశాలకు జూన్ 10 లోగా దరఖాస్తు చేయాలని చెప్పారు. ఐటిఐఏపీజీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలన్నారు. ప్రభుత్వ ఐటీఐ తెనాలి, గుంటూరులో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రంలోనూ సర్టిఫికెట్లతో ఈ నెల 9 నుంచి సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకుని, అభ్యర్థులు జూన్ 18 నుంచి 26 లోగా జరిగే కౌన్సిలింగ్‌కు తెనాలి, గుంటూరు ఐటిఐలలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని కోరారు.

మందడం యువకుడు ఐఎఫ్ఎస్‌కు ఎంపిక

- తుమ్మల కృష్ణ చైతన్యకు జాతీయ స్థాయిలో 74వ ర్యాంకు



తుమ్మల కృష్ణచైతన్య

గుంటూరు(విద్య), మేడికొండూరు, మే8: జాతీయ స్థాయిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన ఫలితాల్లో జిల్లాకు చెందిన తుమ్మల కృష్ణచైతన్య సత్తాచాటారు. తుళ్లూరు మండలం, మందడం గ్రామానికి చెందిన తుమ్మల కృష్ణ చైతన్య ఇండియన్ ఫారెస్ట్ సర్వీసుకు ఎంపికయ్యారు. బుధవారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన ఫలితాలలో 74వ ర్యాంక్ సాధించారు. దేశ వ్యాప్తంగా 147మంది ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించగా కృష్ణ చైతన్య 74వ ర్యాంక్ సాధించారు. కృష్ణా జిల్లా విజయవాడకు చెందిన తుమ్మల రాజారావు, సుజాత దంపతుల కుమారుడు కృష్ణ చైతన్య ప్రస్తుతం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, వాణిజ్య విభాగంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు.

అమరావతి ద్రోహులకు తగిన గుణపాఠం చెప్పాలి

- 1604వ రోజుకు ఆందోళనలు ..



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు మే 8: అమరావతి ద్రోహులకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రాజధానికి 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుండి రైతులు రైతుకూలీలు , మహిళలు చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు బుధవారం నాటికి 1604వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజధాని అమరావతికి ఒక్క రూపాయి తీసుకోకుండా తాము భూములు ఇస్తే, ఆ ప్రాంత రైతుల ప్రజల అభిప్రాయం తీసుకోకుండా జగన్‌రెడ్డి మూడు రాజధానులను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. ప్రజలంటే లెక్కలేని ఈ ప్రభుత్వానికి ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని, వైసీపీకి ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి , జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.85
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00

70,776 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 57,850 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 70,776 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 42,624 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18000
నెంబరు. 5	9000	14000
273	10500	14000
341	9000	17000
4884	9000	14000
సూపర్ 10	–	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000
బ్యాడిగి	8500	16000
దేవనూరు డీలక్స్	9000	15000
తెల్లకాయలు	5000	11500

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

జగన్ పాలనలో అప్పులు తప్ప..

అభివృద్ధి లేదు

- ధర్మానికి, అధర్మానికి పోరాటం : నన్నూరి నర్సిరెడ్డి
- రాజధాని అమరావతి కోసం కూటమి రావాలి
- మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ బాబు
- అశేష జనసందోహం మధ్య భాష్యం ప్రవీణ్ ప్రచార ర్యాలీ
- పాల్గొన్న సినీ నటుడు శివాజీ

అచ్చంపేట, మే 8: జగన్ పాలనలో అప్పులు, అరాచకాలు తప్పా అభివృద్ధి లేదని తెలంగాణా టీడీపీ నేత నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అచ్చంపేటలో టీడీపీ, జనసేన, బీజేపీల ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్‌తో పాటు టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ బాబు, నన్నూరి నర్సిరెడ్డి, సినీ నటుడు శివాజీ పాల్గొన్నారు.

నర్సిరెడ్డి మాట్లాడుతూ జగన్ ఆస్తులు పెంచుకొని ప్రజల ఆస్థికి ఎసరు పెట్టాడని, ప్రజలు ఒక్క అవకాశం అని ఇస్తే నదుల్లో ఇసుకను సైతం తవ్వేసి అమ్ముకున్నాడని అన్నారు. 66 సంవత్సరాల రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్‌రెడ్డి ఐదు సంవత్సరాల్లో రూ.8 లక్షల కోట్ల అప్పు చేశాడని, ఆ డబ్బంతా ఏమైందని ప్రశ్నించాడు. ఒక్క డీఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగులను, సీపీఎస్ రద్దు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేశాడని దుయ్యబట్టారు. విద్యుత్, ఆర్టీసీ చార్జీల పెంపు, లిక్కర్ ధరల పెంపు, చెత్తపై పన్ను వంటి వాటితో సామాన్యుల నడ్డివిరిచాడని మండిపడ్డారు. ఇలాగే వదిలేస్తే రాష్ట్ర ప్రజలు పక్కరాష్ట్రాలకు పారిపోయి బతకాల్సి వస్తుందన్నారు. ఈ ఆర్థిక అచారక సీఎం జగన్‌ను గద్దెదించాల్సిన కర్తవ్యం రాష్ట్ర ప్రజలందరిపై ఉందన్నారు.

మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా మాత్రమే రాజధాని అమరావతి నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. జగన్ మాటలు మోస పూరితమని, ఎస్సీలకు చెందిన 27 పథకాలు తొలగించాడని అన్నారు. డాక్టర్ సుధాకర్ ఆత్మహత్యకు ఈ ప్రభుత్వమే కారణమన్నారు. అలాగే సుబ్రహ్మణ్యంపై అరాచకంగా దాడి చేసి హత్యచేసి డోర్ డెలివరి చేసిన హంతకులకు జగన్ అందలమేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తల్లికి, చెల్లికి ద్రోహం చేసిన వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ దారుణాలను ఇక ప్రజలు సహించే స్థితిలో లేరని, జగన్‌ను ఇంటికి సాగనంపి ప్రజా ప్రభుత్వాన్ని అదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. భాష్యం ప్రవీణ్‌ను, శ్రీకృష్ణ దేవరాయలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సినీ నటుడు శివాజీ, డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్‌లు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. పెదపాలెం నుంచి 60 ట్రాక్టర్లతో ప్రజలు ర్యాలీలో



ప్రజలకు అభివాదం చేస్తున్న భాష్యం ప్రవీణ్, జవహార్, నర్సిరెడ్డి, శివాజి

పాల్గొన్నారు. కార్యక్రమంలో రుద్రమదేవి, నందిగం ఆశీర్వాదం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి ..

పెదకూరపాడు : మండలంలోని తమ్మవరం గ్రామ వైసీపీకి చెందిన 80 కుటుంబాల వారు బుధవారం ప్రవీణ్ పార్టీ కండువాలను వేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నియోజక వర్గ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో అర్తిమళ్ళ రమేష్, మల్లెల వెంకట చలపతిరావు, వైసీపీకి చెందిన కట్టా వెంకాయమ్మ, ఏనుగుల శివ కుమారి, తోట హనుమాయమ్మ, సంకు అంజమ్మ, కీలం హరీష్, ఘంటా లక్ష్మి, తోట శ్రీరామయ్య, సాంబశివరావు, ముప్పెర అంజమ్మ తదితరులు పాల్గొన్నారు. వీరంతా సీనియర్ నేత కీలం అనంతమ్మ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే పెదకూరపాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ చాంద్‌బాషా వైసీపీని వీడి భాష్యం ప్రవీణ్ సమక్షంలో పార్టీలో చేరారు.

టీడీపీ అధికారంలోకి రావటం ఖాయం

- భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ

ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి రావటం ఖాయమని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. మండలంలోని రామాపురం ఎస్సీ కాలనీ వైసీపీకి చెందిన పలువురు బుధవారం టీడీపీలో చేరారు. భాష్యం రామకృష్ణ వారికి టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ, ప్రముఖ ఆడిటర్ గడ్డిపాటి సుధాకర్‌లు మాట్లాడుతూ అమరావతి రాజధాని అయితే ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రామాపురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచించి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌కు, ఎంపీ అభ్యర్థి శ్రీ కృష్ణ దేవరాయలకు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, టీడీపీ మండల నేతలు ఏటుకూరి బ్రహ్మయ్య, క్రాపా వీర సింహం, ఏటుకూరి రత్నకుమార్, దర్శి రవి, సుంకర చిన వెంకటేశ్వర్లు, కొరిటాల మస్తాన్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



భారీగా హాజరైన ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలు



టీడీపీలో చేరిన రామాపురం గ్రామస్తులతో భాష్యం రామకృష్ణ, గడ్డిపాటి సుధాకర్

వైసీపీ కోటలో టీడీపీ పాగా

- పలు కుటుంబాల వారు టీడీపీలో చేరిక..
- కండువాలు కప్పి ఆహ్వానించిన యరపతినేని శ్రీనివాసరావు

దాచేపల్లి, మే 8: వైసీపీకి కంచుకోట ఇరికేపల్లి గ్రామంలో టీడీపీ పాగా వేసింది. మంగళవారం రాత్రి ఆగ్రామంలోని వైసీపీకి చెందిన 30 కుటుంబాల వారు యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్సీ, రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలు మాట్లాడుతూ యరపతినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా వున్న సమయం లోనే ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు వేయించారని, చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. వైసీపీ నేతలు ఎవ్వరూ ఈఐదేళ్లలో తమ గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదని, తమను వైసీపీకి ఓటు బ్యాంక్‌గానే వాడుకున్నారన్నారు. అందుకే టీడీపీలో చేరామని, యరపతినేని గెలుపునకు కృషిచేస్తామన్నారు. టీడీపీలో చేరిన వారిలో ఈద సీతారామిరెడ్డి, కాసు సాంబిరెడ్డి, దాసరి పూర్ణ, నాగెండ్ల డేవిడ్, నాగెండ్ల కృపయ్య, మరియదాసు, దిలీప్, కడియం సురేష్, మణికుమార్, బాసిపొంగు మరియదాసు, పుట్టా వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 200 కుటుంబాలు

పిడుగురాళ్ల: స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో దాచేపల్లి, పిడుగురాళ్ల, గురజాల, మాచవరం మండలాలకు చెందిన 200కు పైగా కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. పిడుగురాళ్ల ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన షేక్ సుభాని, జానీబాష, షేక్ మాబు, మేకల లక్ష్మీ, సయ్యద్ సుభాని, మేకల శ్రీలక్ష్మీ, గోగుల రామయ్యతో పాటు మరో 150 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అలాగే పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన 15 ముస్లిం కుటుంబాలు, దాచేపల్లి మండలం నారాయణపురం, నడికూడి గ్రామాల్లోని వడ్డెరలు 15, గామాలపాడు ఎస్సీలు 30, మాచవరం మండలం చెన్నాయపాలెం రజకులు 10, పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామంలోని వివిధ సామాజికవర్గాలకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారందరికీ యరపతినేని శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన



ఇరికేపల్లి గ్రామంలో యరపతినేనికి మద్దతు తెలుపుతున్న ఎస్సీకాలనీ మహిళలు

వారిలో ఎస్‌కె రఫీ, సుభాని, పణితి కాంతారావు, గోళ్ల నారాయణ, నర్రా పుల్లయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, పావులూరి ఆంజనేయులు, శ్రీనివాసరావు, మణికంఠ, మందా కోటితో పాటు మరికొందరు ఉన్నారు.

తండ్రి గెలుపు కోసమే అమెరికా నుండి..

అమెరికాలోని డల్లాస్‌లో నివాసముండే యరపతినేని శ్రీనివాసరావు కుమార్తె కంచేటి రేణుక తన తండ్రి గెలుపు కోసం అమెరికా నుంచి గత వారమే నియోజకవర్గానికి చేరుకున్నారు. రాగానే తెలుగు మహిళలతో కలిసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రచారం నిర్వహించేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలోనే బుధవారం పిడుగురాళ్ల పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన తండ్రికి గురజాల నియోజకవర్గ ప్రజలన్నా, పార్టీ కార్యకర్తలన్నా ఎంతో అభిమానమని, వారికి ఏ అవసరం వచ్చినా తానున్నాననే ఇచ్చే భరోసా వెలకట్టలేనిదని అన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలతో పాటు యరపతినేని గురజాలకు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సైకిల్‌గుర్తుపై ఓటువేసి తన తండ్రిని, అలాగే లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని కోరారు. అలాగే యరపతినేని శ్రీనివాసరావు సతీమణి నాగమణి పిడుగురాళ్ల పట్టణంలోని 2, 14, 15, 18 వార్డులలో మహి ళలు, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



టీడీపీలో చేరిన వారితో యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యరపతినేని కుమార్తె రేణుక

కూటమితోనే సంక్షేమం

- మాచర్ల కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి

వెల్దుర్తి, మే 8: సంక్షేమం అందాలంటే కూటమి అధికారంలోకి రావాలని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయిందన్నారు. అక్రమ కేసులతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రాష్ట్రం సంక్షేమంగా ఉండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. మాచర్ల నియోజకవర్గంలో దోపిడి, దుర్మార్గాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. వీటిని అరికట్టాలంటే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కూటమి అధికారంలోకి గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గ్రామానికి చేరుకున్న బ్రహ్మారెడ్డికి ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, నరసయ్య, మల్లయ్య, గురవారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో పాల్గొన్న బ్రహ్మారెడ్డి



ఎన్నికల ప్రచారంలో అభివాదం తెలియజేస్తున్న బ్రహ్మారెడ్డి

రెంటాలలో బ్రహ్మారెడ్డికి బ్రహ్మారథం

రెంటచింతల : రెంటాల గ్రామంలో జూలకంటి బ్రహ్మారెడ్డికి మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీసి, మంగళహారతుల ఇస్తూ.. యువకులు బాణసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. జోరు వానలో తడిసి ముద్దయైనప్పటికి గొడుగులు పట్టుకుని జయ జయ ధ్వానాలతో ఎన్నికల ప్రచార రథాన్ని ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మిమ్మల్ని నమ్ముకుని ఎన్నికల బరిలోకి దిగానని ఒక్కసారి పరిపూర్ణమైన మనస్సుతో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. 1983 జనవరిలో తన తండ్రి నాగిరెడ్డి గురజాల ఎమ్మెల్యేగా పోటీ చేసినపుడు గ్రామస్థులు ఏ విధంగా అభిమానించి ఆదరించారో.. అలానే తనను ఆదరించాలని, మీ దీవెనలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రైతు విభాగం కన్వీనర్ చేర్రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కోటిరెడ్డి, పేరం సర్వారెడ్డి, గొంటు నర్శిరెడ్డి, మంగిరెడ్డి, ఆదిరెడ్డి, వెన్నా కృష్ణారెడ్డి, మన్నెం వెంకటరెడ్డి, అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, మర్రి రాజ్ కుమార్, ఆదూరి శివ, కాయితి రవి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, పల్లెర్ల సత్యనారాయణరెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.న్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం

- భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుందాం
- ఎన్నికల ప్రచారంలో కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, మే 8: ప్రజలను పట్టి పీడించి పిచ్చి కుక్కల్లా పీక్కుతింటున్న బాదుడు ప్రభుత్వాన్ని సాగనంపుదాం. భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుందామని ప్రజలకు నియోజక వర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. మండలంలోని బృగుబండ, కందులవారిపాలెం, గోగులపాడు గ్రామాల్లో నరసరావుపేట కూటమి ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు సతీమణి మేఘనతో కలసి బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అనే గజ దొంగను తరిమి కొట్టడాన్ని ప్రజల చేతుల్లో ఓటు అనే ఆయుధం ఉందన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేశానని అబద్ధాలు చెపుతున్న జగన్‌కు రానున్న ఎన్నికల్లో తమ అమూల్య మైన ఓటుతో బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ పాలనలో అన్ని కులాల వారు తీవ్రంగా మోస పోయారని విమర్శించారు. పరిశ్రమలు లేక ఉపాధి దొరక్క రాష్ట్రంలో యువశక్తి నిర్వీర్యం అయిందన్నారు. ముందుగా కన్నాతో పాటు మేఘనలు ఇంటింటికి వెళ్ళి సూపర్-6 పథకాలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ



బృగుబండలో ప్రజలకు అభివాదం చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, లావు మేఘన



కన్నాకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్న తెలుగు మహిళలు

దేవరాయలను సైకిల్‌గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముందుగా ఆయా గ్రామాల్లోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామాలకు వచ్చిన కన్నా, మేఘనలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి వారి పై పూల వర్షం కురిపిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగు మహిళలు వీరికి ఎదురెళ్ళి హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ అమరేశ్వరరావు, మక్కపాటి రామచంద్రరరావు, ఆళ్ళ సాంబయ్య, బొర్రా వెంకట అప్పారావు, అన్నదాసు వెంకట్రామయ్య, పసుపులేటి శివ మల్లారెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణల విజయాన్ని కాంక్షిస్తూ శ్రీకృష్ణ దేవరాయల సతీమణి లావు మేఘన, ఎంఎల్‌సీ జంగా కృష్ణమూర్తిలు బుధవారం సాయంత్రం సత్తెనపల్లి మండలంలోని ధూళ్ళిపాళ్ళ, ఫణిదం గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి లావు శ్రీ కృష్ణ దేవరాయలను, కన్నాను గెలిపించాలని ప్రజలను కోరారు. సూపర్ - 6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు. వారితో పాటు బొర్రా వెంకట అప్పారావు, పలువురు టీడీపీ నాయకులు, జనసేన నాయకులు ఉన్నారు.

మాలల పంతం.. వైసీపీ అంతం

- టీడీపీ క్రిష్టియన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మ్యానీ

క్రోసూరు, మే 8: మాలల పంతం, వైసీపీ అంతం నినాదంతో ప్రతి మాల సోదరుడు నడుం బిగించి టీడీపీ కూటమి విజయమే ధ్యేయంగా శ్రమించాలని టీడీపీ రాష్ట్ర క్రిష్టియన్ సెల్ అధ్యక్షుడు మద్దిరాల మ్యానీ అన్నా రు. బుధవారం క్రోసూరులో పెదకూరపాడు కూటమి అ భ్యర్థి భాష్యం ప్రవీణ్ అధ్యక్షతన మాలల ఆత్మీయ సమా వేశం నిర్వహిచగా, మ్యాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. మ్యానీ మాట్లాడుతూ.. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే రాష్ట్రంలో దళితులకు గుర్తింపు వచ్చిందన్నారు. దళితుల సంక్షేమంకోసం అనేక కార్యక్రమాలు అమలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాల పరంపర కొన సాగిందని, కూటమి అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని, రక్షణ ఉంటుందన్నారు. పార్ల మెంట్ తొలి తెలుగు స్పీకర్‌గా జీఎంసీ బాలయోగికి అవకాశం కల్పించింది చంద్రబాబేనన్నారు. దళితులకు పదవుల కేటాయింపులోనూ టీడీపీ హయాంలోనే అధిక ప్రాధాన్యం లభించిందన్నారు. మాలలందరూ 13న జరిగే ఎన్నికల్లో సైకిల్‌గుర్తుపై



సమావేశంలో మాట్లాడుతున్న మద్దిరాల మ్యానీ

ఓటు వేసి ఎంపీగా శ్రీకృష్ణ దేవ రాయలను, ఎమ్మెల్యేగా భాష్యం ప్రవీణ్‌ను గెలిపించా లన్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. భాష్యం ప్రవీణ్ మాట్లాడు తూ మాల సోదరులందరినీ గుండెల్లో పెట్టుకుంటానని, ఎవరికి ఏఅవసరం వచ్చినా తక్షణమే స్పందిస్తానన్నారు. తన వ్యక్తిగత సహాయకుడు నరేష్ మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తేనని, మాలలంటే తనకు ఎంతో అభిమానం ఉందన్నారు. కార్యక్రమంలో గుడిపూడి రాజు, గుడిపూడి చిన రాజు, గుడిశ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యానీని భాష్యం ప్రవీణ్ పూలమాలలు, జ్ఞాపికత సత్కరించారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

- ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

నకరికల్లు, మే 8 : సత్తెనపల్లి నియోజక వర్గ జనసేన, బీజేపీ బల పరిచిన కూటమి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను, కూటమి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంఎల్‌సీ జంగా కృష్ణమూర్తి కోరారు. బుధవారం నకరికల్లులోని టీడీపీ కార్యాలయంలో ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు కూటమి అభ్యర్థులకు ఓటు వేసే విధంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. సత్తెనపల్లి నియోజకవర్గ, పల్నాడుజిల్లా అభివృద్ధికి కన్నాకు, లావుల గెపులు ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జూనెబోయిన వీరాంజనేయులు, దూదేకుల హుస్సేన్‌బీ, అప్పిశెట్టి వెంకటేశ్వర్లు, పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

కన్నాను, లావును భారీ మెజార్టీతగెలిపించండి

సత్తెనపల్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కన్నా ఫణీంద్ర కోరారు. మండలంలోని కుంకలగుంటలో టీడీపీ, జనసేన,



నకరికల్లు టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో కనుమూరి బాజీ చౌదరి, డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, ముక్కపాటి రామచంద్రరరావు, జవ్వాజి మల్లిఖార్జునరావు, రుసుం కోటయ్య, ఆవుల సుబ్బయ్య, మర్రివేముల సిద్దయ్య, కనుమూరి సాంబశివరావు, కొల్లి వెంకటేశ్వర్లు, షేక్ ఆలీ బాషా తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులను రోడ్డున పడేసిన వైసీపీ

- టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్

పిడుగురాళ్ల, మే 8: సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులను రోడ్డున పడేశారని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. బుధవారం పట్టణ టీడీపీ కార్యాలయంలో బీసీ డిక్లరేషన్, నాయీబ్రాహ్మణుల హామీలతో కూడిన పత్రాలను గంగాధర్, పార్టీశ్రేణులు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేసిందని, ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దుచేసి నాయీబ్రాహ్మణులను రోడ్డున పడవేయడంతో ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాయీబ్రాహ్మణులపై దాడులు, అక్రమలు తప్ప అభివృద్ధి ఏమీలేదన్నారు. సమావేశంలో మాచర్ల నాగేశ్వరరావు, రవి, శ్రీను, గోపి, వీరాంజి, పెదకేశవులు, కూరపాటి రఘురామయ్య, మణికంఠ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పాలనకు మద్దతు పలకాలి

రాజుపాలెం,మే8: రాష్ట్రంలో రౌడీపాలనను అంతముందించి ప్రజాస్వామ్య పాలనకు మద్దతు పలకాలని టీడీపీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామం వచ్చిన సురేష్ స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ కూడా సంతోషంగా జీవించాలి అంటే రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధి చెందాలంటే ఇక్కడ పోటీ చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణను, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చొక్కా శ్రీనివాసరావు, గుడారి గంగారావు, పొత్తూరి శ్రీనివాసరావు, చొక్కా బుల్లి, జమ్ముల తిలక్, కేదారి రమేష్ తదితరులు ఉన్నారు.

చంద్రాజుపాలెంలో ముమ్మర ప్రచారం

బెల్లంకొండ,మే8: మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కూటమి నేతలు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో తిరిగి సూపర్ 6 పథకాల పై అవగాహన కల్పించారు. భాష్యం ప్రవీణ్‌ను గెలిపిస్తే పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, బెల్లంకొండ మండలానికి సాగు, తాగు నీరు అందించి మండలాన్ని సస్యశ్యామలంగా మారుస్తారని అన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓర్సు ఆనంద్, గుంజా గంగారావు, రాంబాబు, లక్ష్మయ్య, తీగ వెంకయ్య, గుంజా శివ, శ్రీనివాసరావు, బసవయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ 6 పథకాలతోనే పేదల అభివృద్ధి

- మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి

మాచర్ల రూరల్, మే 8: సూపర్ 6 పథకాలతోనే పేదల అభివృద్ధి సాధ్యమని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. బుధవారం పట్టణంలోని 96, 97 పోలింగ్ బూత్‌లలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బ్రహ్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరరావు, బాదన్‌బాయి, గాజుల ఆంజనేయులు, దుర్భాకుల ప్రసాద్, గుమ్మడి నానరయ్య, నక్షత్రపు ప్రసాద్, భవానిబాయి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రాజుపాలెం,మే8:గుంటూరు-మాచర్ల రహదారిపై మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఈనెల 7న జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర గాయాలపాలైై వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకులగణపవరం గ్రామానికి చెందిన నూజెండ్ల జీవన్‌బాబు(33) బైక్‌పై రాజుపాలెం వచ్చి తిరిగి వెళ్తుండగా మార్గమధ్యలోని రెడ్డిగూడెం సమీపంలో అతనిని కారు అతివేగంతో వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన జీవన్‌బాబు గుంటూరువైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య లక్ష్మీపార్వతి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్‌ఐ షామీర్ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

అమరావతి, మే 8: పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి ప్రతిరోజు చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. మండల కేంద్రమైన అమరావతిలో తెలుగుదేశం నాయకులు కాపునాడు పల్నాడు జిల్లా అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సత్యనారాయణ సమక్షంలో బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన 100 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు బుధవారం టీడీపీలో చేరారు. వీరందరికి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో యం రమేష్, ఏ.వెంకటనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు. వైకుంఠపురం గ్రామానికి చెందిన 14 కుటుంబాలు ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు. అమరావతి 14వ వార్డు సభ్యులు గుదే రవి కూడా ప్రవీణ్ సమక్షంలో టీడీపీలో చేరారు.


ప్రభుత్వాసుపత్రి భవనం

మీ గౌరవాన్ని.. కాపాడతా

- వెండి, బంగారు వర్తకులను గౌరవంగా చూసుకుంటాం
- ఆత్మీయ సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పక్కన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, మే 8: వెండి, బంగారం, డైమండ్ వర్తకులను ఇబ్బంది పెట్టమని, మరి ముఖ్యంగా గౌరవంగా చూసుకుంటామని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలో నరసరావుపేట వెండి, బంగారు, డైమండ్, నగల వర్తక సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ నరసరావుపేట కూటమి అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు సహాయం చేసే మనిషేనని, పిండాలను కొనే మనిషి కాదన్నారు. ఉన్నది పోగొట్టుకొనే మనిషే గాని లాభపడే మనిషి కాదన్నారు. ఐదు సంవత్సరాల నుంచి కష్టపడుతున్నారని, కుటుంబాన్ని కూడా వదలి పెట్టి తిరుగుతున్నాడని, ఆయనకు ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. నరసరావుపేటలోనే పోటీచేయాలని నిశ్చయించుకొని తాను వచ్చానన్నారు. మీ మీద నమ్మకంతో పోటీ చేస్తున్నానని అన్నారు. వైసీపీ విపరీతంగా డబ్బు ఖర్చుచేస్తోందని ఆరోపించారు. ముందుగా ఆత్మీయ సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తాలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, వీరవల్లి వరదయ్య, వ్యాపారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి బాటలు

- ఈపూరు మండల అభివృద్ధికి జీవీ కృషి
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

ఈపూరు, మే8: వినుకొండ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న జీవీ ఆంజనేయులు ఎమ్మెల్యేగా, శివశక్తి ఫౌండేషన్ ద్వారా 2009- 19లో ఈపూరు మండలంలో అనేక అభివృద్ధి పనులను చేశారు. ముప్పాళ్ళ, కొచ్చెర్ల గ్రామాల్లో ప్రాథమిక వైద్యశాలల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, రైతుల సౌకర్యం కోసం సొసైటీ భవనాలను నిర్మించారు. గ్రామాల్లో, ఎస్సీ కాలనీల్లో, తండాల్లో సీసీరోడ్లు నిర్మాణం చేశారు. అదేవిధంగా తన స్వగ్రామం ఇనుమెళ్ళలో పేదలకు తన సొంత డబ్బులతో భూమి కొనుగోలు చేసి పట్టాలు పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ నిధులతో రాయితీపై రుణాలు పంపిణీ చేసి యువతకు ఉపాధి చూపించారు. మండలంలో ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద రూ.20కోట్ల 42 లక్షలతో 1321 మందికి గృహాలు మంజూరు చేశారు. రైతు రుణమాఫీ ద్వారా 8724 మంది రైతులకు రూ.53కోట్ల 86లక్షలు, 4221 మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.5కోట్ల29 లక్షలు మంజూరు చేయించారు. 820 డ్వాక్రా గ్రూపుల్లోని 8107 మంది మహిళలకు పసుపు కుంకుమ కింద రూ.12కోట్ల50లక్షలు పంపిణీ చేశారు. 351 సిమెంట్ రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణానికి 29 కోట్ల 16 లక్షలు, చంద్రన్న భీమా ద్వారా రూ.3కోట్ల 12లక్షలు మంజూరు చేశారు. మండల కేంద్రమైన ఈపూరు నుంచి ముప్పాళ్ళకు ఆర్అండ్‌బీ తారు రోడ్డు నిర్మాణానికి రూ.కోట్లు మంజూరు చేశామన్నారు. మండలంలో 15 తారురోడ్ల నిర్మాణం, మరమ్మతులకు రూ.39కోట్ల 52లక్షలు మంజూరు చేయించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 203 మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల 3లక్షలు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 189 మంది లబ్ధిదారులకు కోటి 90లక్షలు, బీసీ కార్పొరేషన్ ద్వారా 315 మందికి రూ.3కోట్ల 16లక్షలు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఏడుగురికి రూ.7లక్షలు, కాపు కార్పొరేషన్ ద్వారా 189 మందికి కోటి 90లక్షలు మంజూరు చేశారు. ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా రూ.9కోట్ల44లక్షలతో 214 బోర్లు మంజూరు చేశారు. ఆర్‌డబ్ల్యుయస్ ద్వారా 27 పనులకు రూ.5కోట్ల 26లక్షల నిధులు మంజూరు చేశారు. హార్టీకల్చర్ ద్వారా 1036 మంది రైతులకు కోటి 4లక్షలు 79 వేలు సబ్సిడీ మంజూరు చేశారు. ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ద్వారా 144 మంది నిరుద్యోగులకు ప్రతి నెల రూ2వేలు పంపిణీ చేశారు. వనికుంటలో మోడల్ స్కూల్ నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేశారు. వాటర్ గ్రిడ్ నిర్మాణం కోసం మండలానికి రూ.159 కోట్లు మంజూరు చేశారు. నిరుపేదలు పండుగలను సంతోషకరంగా జరుపుకునేందుకు రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు అందజేశారు. బడికివెళ్లే ఆడపిల్లల సౌకర్యార్థం సైకిళ్లు పంపిణీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే మండలాన్ని అన్ని విధాల అభివద్ధి చేస్తానని జీవీ ఆంజనేయులు అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకుంటే రాష్ట్రాభివృద్ధికి పాటుపడతారన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు.

ఆత్మీయం. అనూహ్యం

- ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళుతున్న ప్రత్తిపాటి, లావు
- వివిధ వర్గాల వారితో నిత్యం ఆత్మీయ సమావేశాలు
- నాయకులకు బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకం



ముస్లిం మైనారిటీలతో ఆత్మీయ సమావేశం


వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు...

చిలకలూరిపేట, మే 7: పోలింగ్ సమీపిస్తున్న వేళ చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు వివిధ వర్గాల నుంచి మద్దతు అనూహ్యంగా పెరుగుతోంది. నియోజకవర్గ గ్రామాల్లో, పట్టణంలోని వార్డులలో ప్రచారం సందర్భంగా పర్యటనకు వస్తున్న ప్రతిపాటి పుల్లారావుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పలు వార్డులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని ఆ వార్డులలో అయ్యే ఖర్చులను భరిస్తున్నారు. గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది.

వివిధ వర్గాల వారితో నిత్యం ఆత్మీయ సమావేశాలు

పలు సామాజిక వర్గాల వారు పెద్దఎత్తున ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి అభ్యర్థులు ఆహ్వానించి తమ మద్దతును ప్రకటిస్తున్నారు. నారీ గళం పేరుతో మహిళల ఆత్మీయ సమావేశం సోమవారం రాత్రి స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరిగింది. మహిళల వైపు నుంచి ఇంతటి స్పందన పార్టీ నాయకులే ఊహించలేదు. అంతకు ముందు ఎస్ఎంఎస్ షాదీఖానాలో ముస్లిం మైనారిటీల ఆత్మీయ స మావేశం, సింగ్ కళ్యాణ్ మండ పంలో యాదవుల ఆత్మీయ సమా వేశం, వాసవి గ్రాండ్‌లో ఆర్యవైశ్యు ల ఆత్మీయ సమావేశం, ఇంకా ఇవి కాక నర్సులు కాంపౌండర్ల ఆత్మీయ సమావేశం, డాక్టర్లతో ఆత్మీయ సమావేశం, జర్నలిస్టు లతో, ఎస్టీలతో ఆత్మీయ సమావే శం, టిడ్కో గృహస్తులతో సమావే శం, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆత్మీయ సమావే శం, ఇతర పలు వర్గాల వారితో కూడా ఆత్మీయ సమావేశాలు జరిగాయి. ఎన్నికల్లో తమ విజయానికి సహకరించాలని ఈ సమావేశాలలో ప్రతిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణదేవరాయలు కోరుతున్నారు. టీడీపీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో ఎన్నారైలు ఇక్కడకు వచ్చి సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. యువతకు ఉద్యోగాల కల్పనలో తాము పూర్తిగా సహకరిస్తామని, తమ వంతు బాధ్యత నెరవేరుస్తామని ఎన్ఆర్ఐలు ప్రకటించారు.

ప్రచారంలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు

చిలకలూరిపేట నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారంలో పలువురు ప్రముఖులు కూడా పాల్గొంటున్నారు. సినీ నటుడు శివాజీ, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. అభ్యర్థుల కుటుంబ సభ్యులు పాల్గొని ఇంటింటికి తిరిగీ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్, సతీమణి వెంకట కుమారి, కుమార్తె డాక్టర్ స్వాతి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తండ్రి లావు రత్తయ్య పట్టణంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ టిడిపి విజయానికి కృషి చేస్తున్నారు. శ్రీకృష్ణదేవరాయలు భార్య లావు మేఘన, సోదరి రుద్రమదేవి కూడా ఉధృతంగా గ్రామాల్లో, వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు.

పార్టీలో చేరికలతో కోలాహలం

అసెంబ్లీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు జనసేన, బీజేపీ పార్టీల నాయకులను కలుపుకుని ప్రచారంలో ముందుకు పోతున్నారు. జనసేన నాయకులు తోట రాజా రమేష్, బీజేపీ నాయకులు తాటిపర్తి జయరామిరెడ్డి తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రతిపాటి పుల్లారావు గృహం వద్ద రోజూ కోలాహలంగా ఉంటున్నది. ప్రతిరోజు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారే కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారు. వారికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు చూపుతున్న బాంబులు, వేటకొడవళ్లు, బరిశెలు, గొడ్డలి, ఇనుపరాడ్లు



జంగమహేశ్వరపాడులో నాటుబాంబుల కలకలం

- అనుమానాలను రేకెత్తిస్తోన్న పోలీసుల తీరు

దుర్గి, మే 8: మాచర్ల నియోజకవర్గంలో ఫ్యాక్షన్ గ్రామంగా పేరుగాంచిన జంగమహేశ్వరపాడులో నాటుబాంబుల కలకలం రేగింది. టీడీపీ సానుభూతిపరుడికి చెందిన ఎన్నోఏళ్లుగా ఖాళీగా ఉన్న ఓ గృహంలో బాంబులు, వేటకొడవళ్లు గుర్తించడం.. సమాచారం ఉందని వేకువ జామునే పోలీసులు రావడం.. వంటివి పలు అనుమానాలకు తావిస్తోంది. బుధవారం తెల్లవారుజామున గురజాల డీఎస్పీ పల్లపురాజు, కారంపూడి సీఐ చినమల్లయ్య, దుర్గి ఎస్ఐ కోటయ్య, గుంటూరు నుంచి వచ్చిన బాంబుస్క్వాడ్ గ్రామానికి చేరుకున్నాయి. తమకు ముందస్తు సమాచారం ఉందని గ్రామంలో నివాస యోగ్యంగా లేని, ఖాళీగా ఉన్న టీడీపీ సానుభూతిపరుడైన గుమ్మా నాగరాజు ఇంట్లో తనిఖీలు చేశారు. 17 నాటుబాంబులు, ఆరు వేటకొడవళ్లు, 10 ఇనుపరాడ్లు, మూడు బరిశెలు, ఒక గొడ్డలి గుర్తించి దుర్గి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

టీడీపీ వారిని ఇరికించేందుకేనా?

పోలీసుల తీరు చూస్తుంటే టీడీపీ నేతలను ఇరికించేందుకేనా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక దాడులు, అక్రమ కేసులతో గ్రామం విడిచి వెళ్లిన టీడీపీ కార్యకర్తలు పోలీసుల సమక్షంలో, వారి రక్షణలోనే గ్రామానికి చేరుకున్నారు. నాలుగేళ్లకుపైగా లేకపోవడంతో వారిళ్లు ధ్వంసమై ఉన్నాయి. దీంతో ఇటీవల గ్రామానికి వచ్చిన 29 కుటుంబాలు వారు నడిబజార్లోని ఓ రెండిళ్లలో ఉంటున్నారు. ఈ క్రమంలో పోలీసులు రావడం, తనిఖీలు చేయడం, బాంబులు గుర్తించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిన్నెల్లి సోదరులకు వత్తాసు పలుకుతూ టీడీపీ వారిపై అక్రమ కేసులు పెట్టి ఓటింగ్‌కు దూరం చేయాలనే కుట్రలో భాగంగానే పోలీసుల తనిఖీల కుట్ర జరుగుతోందని పలువురు విమర్శిస్తున్నారు.

టీడీపీ కార్యకర్తలే లక్ష్యంగా కుట్ర : జూలకంటి

టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని, అందుకు పోలీసులు సహకరిస్తున్నారని మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. పోలీసులు తనిఖీల పేరుతో బాంబులు స్వాధీనం చేసుకోవడంలో కుట్ర కోణం ఉందన్నారు. గ్రామంలో అలజడులు సృష్టించేందుకు వైసీపీ నేతలు నిరుపయోగంగా ఉన్న టీడీపీ నేతల గృహాల్లో బాంబులు, వేట కొడవళ్లు వారే ఉంచి పోలీసులకు సమాచారం ఇచ్చి కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. భయంతో బిక్కుబిక్కుమంటూ గ్రామానికి చేరుకున్న వారెవరైనా ఇటువంటి పనులకు సాహసిస్తారా అని ప్రశ్నించారు. పిన్నెల్లి సోదరులకు ఓటమి భయం పట్టుకుందని, అందులో భాగంగానే మూడు రోజుల క్రితం మాచర్ల పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న తమ శ్రేణులపై దాడులు చేశారని, వెల్దుర్తి మండలం గుండ్లపాడులో ప్రచారాన్ని అడ్డుకున్నారన్నారు. వైసీపీకి అనుకూలంగా లేని గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టించేందుకు కుట్రలు జరుగుతున్నాయని బ్రహ్మారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.


ఎస్పీ బిందు మాధవ్

సమస్యాత్మక ప్రదేశాల్లో.. 800 సీసీ కెమెరాలు

- ఎస్పీ బిందు మాధవ్

నరసరావుపేట, మే 8: పోలింగ్‌ను పురస్కరించుకొని జిల్లాలోని సమస్యాత్మక ప్రదేశాలలో 800 సీసీ కెమెరాలను ఏర్పాటుచేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ బుధవారం తెలిపారు. జిల్లాలోని సమస్యాత్మకంగా గుర్తించిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో పెదకూరపాడు, గురజాల, మాచర్ల, వినుకొండ నియోజకవర్గాలలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల లోపల బయట కూడా వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్‌స్టేషన్ల ఏవైతే ఉన్నాయో వాటన్నింటిలోనూ 800 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సీసీ కెమెరాలకు సంబంధించి లైవ్ మానిటరింగ్ మా కంట్రోల్ రూమ్‌లో వుంటుంది. ఏ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా అక్కడ దగ్గరలో ఉన్న క్విక్ రెస్పాన్స్ టీం లేదా రాపిడ్ రెస్పాన్స్ టీంలను సత్వరం అక్కడికి తరలించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా ప్లాన్ చేయడం జరిగింది. పల్నాడు జిల్లాకి ఎక్కువ కేంద్ర సాయుధ బలగాలను కేటాయించారన్నారు. 19 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు వచ్చాయని వారితో పాటు అదనంగా కర్ణాటక, తమిళనాడు పోలీస్ అలాగే తమిళనాడు నుంచి హోంగార్డ్స్ కూడా రావడం జరిగింది. రోజు సాయంత్రం 6 గంటలకు మొదలుపెట్టి రాత్రి 12 గంటల దాకా రకరకాల సమస్యాత్మకమైన ప్రాంతాల్లో వీరందరూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా ప్రజలందరూ ధైర్యంగా మీ ఓటు హక్కుని వినియోగించుకోవాలని ఎస్పీ బిందు మాధవ్ కోరారు.

ఆదరించండి.. అండగా నిలుస్తా

- ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవింద బాబు

నరసరావుపేట, మే 8: ఆదరిస్తే అండగా నిలుస్తానని టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు తెలిపారు. బుధవారం ఆయన నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే చంద్ర బాబు మళ్ళీ సీఎం కావాలన్నారు. బీసీ అభ్యర్థి అయిన తనపై చంద్రబాబునాయుడు ఎంతో నమ్మకంతో టిక్కెట్ కేటాయించారన్నారు. తనకు బీసీలు అండగా నిలిచి విజయానికి కృషిచేయాలని కోరారు. తాను గెలిస్తే బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నరస రావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తానని చెప్పారు. వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. ఎక్కడ చూసినా విధ్వంసమే. విద్యుత్తు, ఆర్టీసీ చార్జీలను పెంచి సామాన్యులపై వైసీపీ ప్రభుత్వం మోయలేని భారం వేసిందని విమ ర్శించారు. ఇసుక, మట్టి మాఫి యాతో వైసీపీ నేతలు ప్రభుత్వం సొమ్మును దోచుకున్నారన్నారు. జగన్ పాలనలో అన్ని రంగాలు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని అరవిందబాబు అన్నారు.

50 ఏళ్లకే పింఛను..

కూటమి అధికారంలోకి వస్తే సామాన్యులకు సంక్షేమ పథకాలు అందిస్తూనే సమాంతరంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల్లో పేదలకు 50 ఏళ్లకే పింఛను నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందించడం జరుగుతుందన్నారు. జగన్ వచ్చాక రాష్ట్రంలో ముస్లింలపై అనేక దాడులు జరిగాయని చెప్పారు. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లకు టీడీపీ కట్టుబడి ఉందన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు పలు పథకాలు ప్రవేశపెట్టారు. సూపర్-6 హామీల్లో మహిళలకే తొలి ప్రాధాన్యం. మహిళలకు నెలకు రూ.1500 బ్యాంకులో వేస్తామని మేనిఫెస్టోలో ఉంది. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం వల్ల మహిళలకు ఖర్చు తగ్గుతుంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల వారు కష్టపడి సంపాదించే సొమ్ము ఆదా చేసుకోవచ్చు. తల్లికి వందనం ద్వారా చదువుకునే పిల్లలు ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ వర్తింపజేయడం వల్ల చదువుల ఖర్చు తగ్గుతుందని అరవిందబాబు చెప్పారు. ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని అరవిందబాబు కోరారు.


ఎన్నికల ప్రచారంలో అరవిందబాబు

ప్రజాదరణ .. అపూర్వం

- ప్రవీణ్‌కు గ్రామ గ్రామాన హారతులు ఇస్తున్న మహిళలు
- ప్రజల్లో మమేక మవుతూ ప్రచారంలో దూసుకు పోతున్న ప్రవీణ్

పెదకూరపాడు, మే 8: పెదకూరపాడు నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బాష్యం ప్రవీణ్ ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ సూపర్ - 6 పథకాల లబ్ధి గురించి వివరిస్తున్నారు. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగు నీరు ఇబ్బందులు లేకుండా చూస్తానని ప్రచారంలో హామీ ఇస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. మరో నాలుగు రోజుల్లోనే పోలింగ్ ఉండగా గెలుపు ధీమాతో ఎన్నికల రణక్షేత్రంలో ఉత్సాహంతో కదులుతున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో కన్పిస్తున్న ఆదరణతో విజయం ఖాయమనే భావిస్తున్నారు. అమరావతి రాజధానిగా కొనసాగాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా బాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర బంగారు భవిష్యత్ కోసం నారా చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచే లక్ష్యం కలిగిన ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తోడుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ల్యాండ్, శాండ్, మైన్ లాంటి విధానాలతో రాష్ట్రాన్ని, ప్రజల సంపదను దోచుకోవాలని ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే శంకరరావు చూస్తున్నారన్నారు. ప్రజల సంపద పెంచి ప్రజలకు అండగా నిలుస్తానని ప్రకటించిన నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. ప్రవీణ్ ప్రచారానికి లభిస్తున్న ఆదరణ చూసి అత్యధిక మెజార్టీతో విజయం సాధించటం ఖాయమని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రవీణ్ తనయుడు అఖిల్ కూడా తనదైన పంథాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.


ప్రవీణ్‌ను గెలిపించాలంటూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న తనయుడు అఖిల్


పార్టీ నేతలతో కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రవీణ్



పార్టీలో చేరినవారికి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, మే 8: మండలంలోని వడ్డెంగుంట, సరికొండపాలెం, సరికొండపాలెం తండాల్లో బుధవారం వినుకొండ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావులతో కలసి వడ్డెంగుంటలో ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. మహిళలు, యువకులు భారీసంఖ్యలో తరలివచ్చి హారతులు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జీవీ ఆంజ నేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల భూములను లాక్కునేందుకు జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం మరోసారి వస్తే మన ఆస్తులు, పత్రాలన్నీ ఎమ్మెల్యే బొల్లా, అధికారుల చేతుల్లో ఉంటాయని హెచ్చరించారు. మళ్లీ అవకాశం ఇస్తే 15సంవత్సరాలకు మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చినట్లే మన ఆస్తుల పత్రాలను బ్యాంకుల్లో తాకట్టుపెట్టి డబ్బులు తెచ్చుకుంటారన్నారు. ఆడపిల్లలకు పసుపు, కుంకుమ కానుకల కింద పెళ్ళి సమయంలో పుట్టింటివాళ్లు ఇచ్చే పసుపు కుంకుమ కానుకలు కూడా ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. జనసేన, బీజేపీ, తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఐదు రోజుల్లో బూతుల ఎమ్మెల్యేని ఇంటికి సాగనంపి కూటమి అభ్యర్థులైన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. జనసేన నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ బొల్లా అరాచకాలు ఎక్కువయ్యాయని కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులును సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సరికొండపాలెం తండాలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జరపాల గోవిందునాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, వెలిశెట్టి నరసింహారావు, రామిశెట్టి ఏడుకొండలు, ప్రత్తిపాటి ప్రసాదు, ఆయా గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



పట్టణంలోని 25వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జీవీ సతీమణి గోనుగుంట్ల లీలావతి

టీడీపీలో చేరిన చెట్టుపల్లి గ్రామస్థులు

వినుకొండ, మే 8: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో రానుందని, నియోజకవర్గంలో ప్రతి పేదవారికి గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు నివాస స్థలాలను ఇచ్చి శాశ్వత ఇంటి నిర్మాణం చేపడతామని, వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి ఉచిత కుళాయి నిర్మించి తాగునీరు అందిస్తామని ఎన్డీఏకూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు తెలిపారు. మండలంలోని ఉమ్మడివరం పంచాయతీ పరిధిలోని చెట్టుపల్లి గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు అధికార వైసీపీని వీడి గ్రామసర్పంచ్ వీరగంధం ఆనంద్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండాకు చెందిన 25 కుటుంబాలు జీవీ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాదినేని ఆంజనేయులు, డీసీ కొండలు, కర్నాటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కూటమి అభ్యర్థుల ప్రచారం

● భారీగా పాల్గొన్న మహిళలు, యువకులు



వడ్డెంగుంటలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ప్రచారంలో పాల్గొన్న మహిళలు

డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణాలు: లీలావతి

వినుకొండ, మే 8: కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాలందరికి రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణాలు లభిస్తాయన్న విషయాన్ని మహిళలంతా గుర్తుపెట్టుకోవాలని జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని 25వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రూ.3లక్షల వరకు ఉన్న వడ్డీలేని రుణాల పరిమితిని రూ.10లక్షలకు పెంచుతూ కూటమి మ్యానిఫెస్టోలో కూడా చేర్చామని అన్నారు. జీవీ ఆంజనేయులు, లావు కృష్ణదేవరాయులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నూజెండ్లలో హరీష్ విస్తృత ప్రచారం

నూజెండ్ల, మే 8: మండల కేంద్రం నూజెండ్లలో బుధవారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు విజయాన్ని కాంక్షిస్తూ కుమారుడు గోనుగుంట్ల హరీష్ నూజెండ్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టనున్న సూపర్ - 6 పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లగడపాటి వెంకటరావు, గంగినేని ఆంజనేయులు, జనసేన నాయకులు నాగ శ్రీనివాసరావు, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, లగడపాటి సూరిబాబు, గంగినేని బ్రహ్మయ్య, బ్రహ్మనాయుడు, ఎండ్లూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నూజెండ్లలో స్వల్ప ఉద్రిక్తత

నూజెండ్ల, మే 8: మండల కేంద్రం నూజెండ్లలో బుధవారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు, గనుగుంట్ల హరీష్, జనసేన, టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్న సందర్భంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాములవారి దేవాలయం వద్ద వాగ్వాదం జరగటంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న ఐనవోలు ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణరెడ్డి సిబ్బందితో గ్రామానికి వచ్చి ఘర్షణ నివారించారు.

గూండాల్లా వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, మే 8: నరసరావుపేటలో వైసీపీ నాయకులు కొంతమంది గూండాల్లా వ్యవహరిస్తున్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. గురువారం నరసరావుపేట పట్టణంలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికలలో భయాందోళన సృష్టించి, ఓటర్లను రాకుండా చేయాలనే ఆలోచనతో పన్నాగాలు పన్నుతున్నారన్నారు. రేపు దొంగదారులలో విజయాన్ని సాధిస్తామనే భ్రమలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాబోతుందని, ఎవ్వరైనా తప్పుడు చర్యలకు దిగితే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నరసరావుపేట పట్టణంలో మానేడి మోహనరావు ఇంటిపై దాడి చేయడం నీచమైనచర్య అన్నారు. మాచర్ల, గురజాల ప్రాంతాలలో భయభ్రాంతులు చేసేలా వైసీపీ నాయకుల చర్యలు ఉన్నాయన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు మాట్లాడుతూ నరసరావుపేటలో వైసీపీ కార్యకర్తలు అంతా ఇప్పటికే పెట్రోల్ బాంబులు, రాడ్లు, రాళ్ళ కుప్పలు సిద్ధం చేసుకొని దాడిచేసి ఓటింగ్‌కు రాకుండా చేయాలనేది వారి ఆలోచనగా ఉందని పోలీసులకు లేఖ ఇచ్చారన్నారు. ఓటును వినియోగించుకొనేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. నరసరావుపేటలో ఉన్న రౌడీషీటర్స్ అందరినీ పోలీస్ కస్టడీలోకి తీసుకోవాలని, ఎన్నికల రోజున వాళ్ళు ఎవరూ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే నరసరావుపేటలో స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఓటింగ్ జరుగుతుందన్నారు. సమావేశంలో టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు చంద్రా ఆంజనేయులు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కుమార్, సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



యడ్లపాడు ఎస్సీ కాలనీలో ఇంటివద్దనే ఓటు వేస్తున్న దివ్యాంగురాలు

గృహాల వద్దనే ఓటింగ్ ప్రారంభం

యడ్లపాడు, మే 8: ఎన్నికల సంఘం 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులు ఇంటి వద్దనే ఓటు వేసేందుకు కల్పించిన సదుపాయాన్ని మండలంలోని వృద్ధ, వికలాంగ ఓటర్లు సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు 21మంది, 40శాతం పైగా వైకల్యం కలిగిన వికలాంగ ఓటర్లు 15మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిలో భాగంగా ఎన్నికల అధికారులు నిర్దేశించిన రూట్ మ్యాప్ ప్రకారం తొలుత మండలంలోని తిమ్మాపురంలో అనంతరం యడ్లపాడు, మైదవోలు, లింగారావుపాలెం గ్రామాల్లో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సంబంధించి విడివిడిగా బ్యాలెట్ పేపర్లను అందించి వారు గుర్తించిన అనంతరం కవర్‌లో సీల్‌వేసి ఓటర్లచేత బ్యాలెట్ బాక్సులలో వేయించారు. తొలిరోజు నిర్వహించిన ఈ ప్రక్రియలో 11మంది వృద్ధులు, 8మంది దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం కూడా ఈ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని ఏఈఆర్‌వో, తహసీల్దార్ ఆషఫున్నీసా బేగం తెలిపారు.

బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం

● టీడీపీ బీసీ సాధికారత సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లె

నరసరావుపేట టౌన్, మే 8: బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం అని, టీడీపీ బీసీ సాధికారత సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు అన్నారు. గురువారం బీసీలకు అండ, తెలుగుదేశం జెండా కార్యక్రమంలో భాగంగా నరసరావుపేటలోని టీడీపీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి ఎన్‌టీఆర్, చంద్రబాబు నాయుడు బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. బీసీ డిక్లరేషన్‌లో అనేక వరాలిచ్చారన్నారు. బీసీలకు కుల వృత్తులు వారి అప్పగిస్తామని చెప్పారని, 50నిండి బీసీలకు రూ.4వేలు పెన్షన్ అందిస్తామన్నారని చెప్పారు. ప్రమాదవశాత్తు ఇబ్బంది జరిగితే రూ.10 లక్షలు బీమా ఇస్తారన్నారు. మరలా సబ్‌ప్లాన్ నిధులు, బీసీ కార్పొరేషన్‌కు కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకుంటారన్నారు. వడ్డెర సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా అన్నికుల సంఘాలతో కలిసి పల్నాడు జిల్లా అన్ని నియోజకవర్గాలు తిరిగామన్నారు. బీసీ డిక్లరేషన్ ద్వారా వడ్డెరలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెరలందరూ టీడీపీకి అండగా ఉండి గెలిపించుకోవాలన్నారు. వడ్డెరలను ఎస్టీలో చేరుస్తారని, క్వారీలలో, గనులలో వడ్డెరలకు 30శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు టీడీపీ హామీ ఇచ్చిందన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మిగిలిన ఎమ్మెల్యే కూటమి అభ్యర్థులను బీసీలు మద్దతుగా నిలిచి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మేదర సంఘం దూళిపాళ్ళ ఏసుబాబు, బట్టరాజు సాధికారిత సమితి కన్వీనర్ పి.ప్రసన్నాంజనేయరాజు, ప్రేమ్ సైదా, టీడీపీ వడ్డెర సాధికార సమితి పల్నాడు జిల్లా కన్వీనర్ టి.నరసింహారావు, నరసరావుపేట బీసీ సంఘం అధ్యక్షుడు పి.బసవేశ్వరరావు, రజక సాధికారిత సమితి కన్వీనర్ పీ బోస్ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్ ఆవిష్కరణ

యడ్లపాడు, మే 8: జన విజ్ఞాన వేదిక రూపొందించిన పీపుల్స్ మేనిఫెస్టో బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు మేలుచేసే మేనిఫెస్టోను జనవిజ్ఞాన వేదిక రూపొందించిందన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, మండల అధ్యక్షురాలు చెరుకూరి సృజన, పీఆర్ విజ్ఞానకేంద్రం బాధ్యులు నూతలపాటి కాళిదాసు, కేతా రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌ల పోలింగ్ 95.18 శాతం

● నేడు ఓటింగ్‌కు అవకాశం

నరసరావుపేట, మే 8: పల్నాడు జిల్లాలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉత్సాహంగా వినియోగించుకున్నారు. 18,433 పోస్టల్ బ్యాలెట్‌ను జారీచేశారు. అయితే నేరుగా పోలింగ్ కేంద్రాల వద్ద ఫారం 12ను అందజేసిన ఉద్యోగులకు కూడా పోస్టల్ బ్యాలెట్ జారీచేశారు. దీంతో అంచనాకు మించి పోస్టల్ బ్యాలెట్‌లను ఉద్యోగులు వినియోగించుకున్నారు. ప్రభుత్వంపై ఉన్న కసితోనే ఉద్యోగులు తమ ఓటు వినియోగించేకున్నారన్న విపక్ష పార్టీలు అంచనా వేస్తున్నాయి. 17,544 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. 95.18 శాతం పోలింగ్ నమోదైంది. పల్నాడు జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి అనివార్య కారణాలతో ఓటువేయని ఉద్యోగులు రేపు నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజీలోని ఫెసిలిటేషన్ సెంటర్లో ఫాం12 సమర్పించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.

నియోజకవర్గం	జారీ చేసిన బ్యాలెట్లు	వినియోగించుకున్న ఓట్లు	పోలింగ్ శాతం
పెదకూరపాడు	2353	2146	94.20
చిలకలూరిపేట	2499	2341	93.68
నరసరావుపేట	3396	3376	99.47
సత్తెనపల్లి	2426	2407	99.22
వినుకొండ	2640	2515	95.27
గురజాల	2488	2314	9301
మాచర్ల	2641	2443	92.85
మొత్తం	**18,433**	**17,544**	**95.18**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి

నూజెండ్ల, మే 8: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 చట్టం రైతులకు తీవ్ర నష్టం చేసే చట్టమని, ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ టీడీపీ నాయకులు బుధవారం తహసీల్దార్ నయూం అహమ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ లగడపాటి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీకృష్ణ యాదవ్, శ్రీరామినేని సుబ్బారావు, ఎండ్లూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న 116మంది ఉద్యోగులు

వినుకొండ, మే 8: లయోలా స్కూల్లో మూడు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు కేంద్రంలో మొత్తం 116 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో వినుకొండ నియోజకవర్గంలో నివాసం ఉంటున్న 98 మందితో పాటు పక్క జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న 21మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల పర్యవేక్షణ సిబ్బంది రెవెన్యూ ఆర్ఐ శ్రీహరి మాట్లాడుతూ గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆర్డర్ కాపీతో పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు కేంద్రం వద్దకు వస్తే ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు.

ఇంటివద్ద 364మంది ఓటింగ్

వినుకొండటౌన్, మే 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గంలో హోం ఓటింగ్ కార్యక్రమాన్ని బుధవారం ఆర్వో సుబ్బారావు ప్రారంభించారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులతోపాటు, ఇంటి నుంచి బయటకు రాలేని దివ్యాంగులకు మొత్తం 364ఓట్లు గుర్తించారు. బొల్లాపల్లి మండలంలో 92, ఈపూరులో 47, శావల్యాపురం 98, వినుకొండ 42, నూజండ్ల 85 మొత్తం 364 ఓట్లను 10 రూట్లలో అధికారులు ఇళ్లవద్దకు పంపించి వారికి ఓటు హక్కు కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగంచుకొని సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ రావాలి

● ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



టీడీపీలో చేరిన కార్యకర్తలతో లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ అరవిందబాబు, కపిలవాయి విజయకుమార్, వట్టికొండ ఆంజనేయులు తదితరులు

నరసరావుపేట టౌన్, రొంపిచర్ల మే 8: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, అందుకోసమే పలువురు టీడీపీలో చేరుతున్నారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో ఉన్న ఎంపీ కార్యాలయంలో రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం, అచ్చెయ్యపాలెం, వీరాటం నుంచి పెద్దఎత్తున టీడీపీలో చేరారు. జీడీసీసీ డైరెక్టర్‌గా ఉన్న ఆంజనేయులు, మరో 50 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతానికి చెందిన ప్రాజెక్టులు ముందుకు సాగాలంటే తెలుగుదేశం పార్టీ వస్తేనే సాధ్యమనే నమ్మకంతో పార్టీలో చేరుతున్నారన్నారు. పల్నాడు జిల్లాలో ఏడుకు ఏడు తెలుగుదేశం జెండా ఎగరవేయాలనే కృషి చేస్తున్నామని, ప్రజల ఆశీర్వాదంతో అది జరుగుతుందన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అభివృద్ధి కోసం, చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని, అమరావతిని సాకారం చేసుకోవాలనే ఆలోచనతో, పోలవరం పూర్తి చేసుకోవాలని వైసీపీ పెద్దపెద్ద నాయకులు టీడీపీలోకి రావడం జరిగిందన్నారు.కార్యక్రమంలో బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇక్కుర్తిలో అరవిందబాబు ప్రచారంలో పాల్గొన్న గ్రామస్థులు

టీడీపీకి పూర్వవైభవం ఖాయం: అరవిందబాబు

నరసరావుపేట రూరల్, మే 8: నరసరావుపేట మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వరుస చేరికలతో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పల్నాడు గడ్డపై టీడీపీ జెండాను ఎగరవేస్తామని డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. మంగళవారం నరసరావుపేట మండలం ఇక్కుర్తిలో ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు స్వచ్ఛందంగా పాల్గొని డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి జగన్‌రెడ్డి పాలన గొడ్డలిపెట్టుగా మారిందని ధ్వజమెత్తారు. ప్రజలకు మేలు చేసే ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరవింద బాబును గెలిపిస్తాం: నల్లపాటి రాము

నరసరావుపేట రురల్: కూటమి ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రాము పేర్కొన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో దరలబాదుడు తప్ప ఏమీ లేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకోరెడ్డి మరోసారి అవకాశం ఇవ్వండి అంటున్నాడని, ప్రజలు పిచ్చోళ్ళు అనేలా వ్యవహరిస్తున్నాడని, ఈ సైకోరెడ్డిని రాష్ట్రం నుంచి తరిమివేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని రాము తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా డాక్టర్ చదలవాడ అరవిందబాబుని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు సీఎంగా చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామన్నారు. జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమేందుకు ప్రజలంతా ఫిక్స్ అయిపోయారన్నారు. జగన్‌రెడ్డిలాంటి సైకో మరోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలోని యువత మొత్తం పొరుగు రాష్ట్రాల్లో కూలి పనులు చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబుని గెలిపించుకుంటాం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని నల్లపాటి రాము పిలుపినిచ్చారు.



నరసరావుపేట మండలం జొన్నలగడ్డలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి నల్లపాటి రాము

వలంటీర్ల ప్రచారంపై ఫిర్యాదు

నాదెండ్ల, మే 8 : మండలంలోని గణపవరం గ్రామంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో బుధవారం వలంటీర్లు పాల్గొన్నారు. 3వ సచివాలయానికి చెందిన వలంటీర్లు కాగితాల భరత్ కుమార్, ముంద్రు రామాంజనేయులు, ఎం సురేష్‌లు కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసీపీకి ఓటు వేయాలని బుధవారం ఉదయం ప్రచారం చేశారు. ఈ విషయంపై గణపవరం టీడీపీ నాయకులు ఫొటోల ఆధారాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి వలంటీర్లను కార్యాలయానికి పిలిపించి విచారణ జరిపారు.

వైసీపీ ఓడిపోతుందని సీఎం జగన్‌రెడ్డికీ అర్థమైంది

● కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు



టీడీపీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే 8: రాష్ట్రంలో వైసీపీ ఓడిపోతున్నదే విషయం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి కూడా అర్థమైందని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో యడ్లపాడు మండలం ఉన్నవ పంచాయతీ మర్రిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో దివ్య కోటేశ్వరరావు, యడ్లపాడు జడ్పీటీసీ ముక్త వాసు, ఎంపీటీసీ మాజీ సభ్యులు శ్రీను సహకారంతో వారంతా టీడీపీలో చేరినట్టు తెలిపారు. పట్టణంలోని 9వ వార్డు నెహ్రూ నగర్ నుంచి వైసీపీకి చెందిన ఏడు కుటుంబాలు టీడీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ప్రత్తిపాటి మాట్లాడుతూ ఓటమి నైరాశ్యంలోని జగన్ సానుభూతి కోసం మళ్ళీ డ్రామలు మొదలు పెట్టినట్టు కన్పిస్తుందని, ఇంట్లో అమ్మ నాన్నలను చంపి అయిన వారినందరినీ తన్ని తరిమి వేసి తరువాత తాను అనాధనయ్యాయని ఏడ్చే రకం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి లబ్ధిదారులకు ఎందుకు నిధులు వేయలేదన్నారు. తన దివాళకోరుతనాన్ని విపక్షాలపై నెట్టాలన్న కుట్రలు ఎందుకు?, ఇదే వైసీపీ 2019 ఎన్నికల ముందు తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఎన్నివిధాలుగా ఇబ్బంది పెట్టిందో కూడా గుర్తు చేసుకోవాలన్నారు. ఏదిఏమైనా రాబోయేది కూటమి ప్రభుత్వమేనన్న ప్రత్తిపాటి పెంచిన పింఛన్లు సహా సంక్షేమ పథకాలతో అన్నివర్గాల వారికి త్వరలో మంచిరోజులు రాబోతున్నాయని, ప్రతి నెల కచ్చితంగా ఇంటి వద్దకే నెలకు రూ.4వేలు పింఛన్ కావాలంటే సైకిల్ గుర్తుపై మాత్రమే ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

రైల్వే లైన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం

చిలకలూరిపేట, మే 8: చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం చెప్పారు. చిలకలూరిపేట రైల్వేలైన్ సాధన సమితి సభ్యులు మల్లికార్జున్, నవీన్, రవివర్మ, నజీర్ ఖాన్, ఆయన స్వగృహంలో ప్రత్తిపాటిని కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేట లాంటి పారిశ్రామిక ప్రదేశంలో రైల్వేలైన్ ఉండటం వలన బహుళ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై తాను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి, రైల్వేలైన్ కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బి.శ్రీనునాయక్, కాంపౌండర్లు, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తుర్లపాటి వెంకట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

23, 24వ వార్డులో వెంకటకుమారి ప్రచారం

చిలకలూరిపేట, మే 8: ఈ ఎన్నికలలో రాష్ట్రంలో కూటమి గెల్చేనే మహిళల భద్రతకు భరోసా అని టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి బుధవారం రాత్రి అన్నారు. టీడీపీ విజయం ఆశిస్తూ పట్టణంలోని 23, 24 వార్డులలో ఆమె ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. వెంకటకుమారికి అడుగడుగునా మహిళలు, యువత, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు.

18వ వార్డులో స్వాతి ప్రచారం

చిలకలూరిపేట, మే 8: రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపించ గల ఏకైక సారథి చంద్రబాబు మాత్రమే అని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె డాక్టర్ స్వాతి బుధవారం రాత్రి అన్నారు. ఆయన లాంటి అనుభవజ్ఞుడు, దార్శనికుడితోనే ముఖ్యమంత్రి జగన్, అయిదేళ్ల వైసీపీ పాలనలో చేసిన గాయాల్ని మాన్పడం సాధ్యమన్నారు. బుధవారం చిలకలూరిపేట 18వ వార్డులో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా డాక్టర్ స్వాతి ప్రచారం నిర్వహించారు. స్థానిక మహిళలు స్వాతికి ఘనస్వాగతం పలికారు. స్థానికులు ఆమెకు వీరతిలకం బహూకరించారు.

పలు గ్రామాలలో ప్రత్తిపాటి శరత్ ప్రచారం

చిలకలూరిపేట, మే 8: రాష్ట్రంలో అత్యధిక ఆధిక్యంతో గెలుపొందే టీడీపీ స్థానాల్లో చిలకలూరిపేట మొదటి పది స్థానాల్లో నిలుస్తుందని మాజీ మంత్రి చిలకలూరిపేట టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు ప్రతిపాటి శరత్ బుధవారం రాత్రి అన్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడి, రామచంద్రాపురం, తాతపూడి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి టీడీపీ మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి, కుమార్తె డాక్టర్ స్వాతి, కుమారుడు శరత్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు

26, 27, 28వ వార్డులలో ప్రత్తిపాటి ప్రచారం

చిలకలూరిపేట, మే 8 :రాష్ట్రంలో ఎవరి భూములు, ఆస్తులు వారికి మిగలాలంటే వైసీపీ ప్రభుత్వం గద్దె దిగాల్సిందేనని, కూటమి ప్రభుత్వం వచ్చాక చీకటిచట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తుందని టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం రాత్రి అన్నారు. తన, మన అన్న తేడా లేకుండా అందరి భూముల్ని అడ్డగోలుగా కొట్టేసేందుకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ దొంగచట్టాన్ని తెచ్చారని ధ్వజమెత్తారు. ఇంట్లో సొంత చెల్లెలికే ఆస్తులు ఎగ్గొట్టి, అప్పులు పంచి, ప్రభుత్వ ఆస్తుల నుంచి మద్యం ఆదాయం వరకు తాకట్టులో పెట్టిన జగన్‌రెడ్డి చేతుల్లో ఇలాంటి ప్రమాదకర చట్టం పెడితే పరిస్థితేంటో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. పట్టణంలోని 26, 27, 28 వార్డుల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాటికి ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు.